మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 79 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada





## కాళేశ్వరంపై విచారణ వేగవంతం

**సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు**

**కాళేశ్వరంపై విచారణ పక్రియ కొనసాగుతోంది**

**నిర్మాణం, డిజైన్, మెంటేనెన్స్ గురించి పూర్తి వివరాలివ్వండి**

**ఏజెన్సీలను అదేశించిన జస్టిస్ చంద్ర ఘోష్**



హైదరాబాద్,జూన్12(ఆర్ఎన్ఎ):కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ పక్రియ కొనసాగు తోంది. ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై జస్టిస్ చంద్ర ఘోష్ కమిటీ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే ప్రాజెక్టును సందర్శించిన కమిటీ.. ఇప్పుడు విచారణను వేగవంతం చేసింది. ఈనేపథ్యంలో కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ మాట్లాడుతూ.. ఈరోజు ఏజెన్సీలతో సమావేశం అయ్యాము. వాళ్లను అఫిడవిట్ ఫైల్ చేయమని చెప్పానని, గ్రౌండ్ రిపోర్ట్ తెలుసుకోవాలని అఫిడవిట్ ఫైల్ చేయమన్నాని ఆయన తెలిపారు. టైం బౌండ్ గురించి ఏజెన్సీలు అందరూ చెప్తున్నారు. ప్రభుత్వం విధించిన సమయంలో ప్రాజెక్టు అందించామని అన్నారని, ఎజెన్సీలను నిర్మాణం, డిజైన్, మెంటేనెన్స్ గురించి పూర్తిగా ఇవ్వాలని అదేశించానన్నారు జస్టిస్ చంద్ర ఘోష్.ఏది చెప్పినా, ఎవరూ

**ఎటువైపు మొగ్గాలో తేల్చుకోలేకపోతున్న**

## ఏదో ఒక స్థానానికి రాజీనామా తప్పదు

**ఒక్కదానికే పరిమితం కావాల్సిందే**

**కేరళ సభలో రాహుల్ వెల్లడి**



తిరువనంతపురం,జూన్12 (ప్రజా మంటలు): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏదో ఒక స్థానానికి రాజీనామా అంశంలో ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఆయన ఈసారి పోటీచేసిన వయనాడ్ (కేరళ), రాయ్‌బరేలీ (యూపీ)లో ప్రజలు ఆయన్ను మంచి మెజార్టీతో గెలిపించారు. దీంతో ఆయన ఇప్పుడు ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈవిషయంపై రాహుల్ బుధవారం స్పందించారు. తాను ఎటువైపు మొగ్గాలో తేల్చుకోలేకపోతున్నట్లు వెల్లడించారు. ఏ నిర్ణయం తీసుకొన్నా రెండు నియోజక వర్గాలు సంతోషంగా అంగీకరిస్తాయన్నారు. ఆయన కేరళలోని మల్లప్పురంలో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు, వయనాడు ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో..

## ఒడిషాలో సిఎంగా తొలి గిరిజన నేత

**బిజెపి సిఎంగా మోహన్ చరణ మాఝి ప్రమాణం**

**ఇద్దరు ఉప ముఖ్యమంత్రులకు అవకాశం**

**హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు**

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సిఎం నవీన్ పట్నాయక్**



భువనేశ్వర్,జూన్12 (ప్రజా మంటలు): ఒడిశాలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ముఖ్యమంత్రిగా మోహన్ చరణ మాఝి ప్రమాణస్వీకారం చేశారు. దీంతో రాష్ట్రంలో భాజపా తరఫున తొలి సీఎంగా రికార్డు సృష్టించారు. ఆయనతోపాటు ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కనక్ వర్ధన్ సింగ్‌దేవ్, తొలిసారి ఎమ్మెల్యే అయిన ప్రవతి పరీదాలు



## ఢిల్లీలో నీటి ట్యాంకర్ల మాఫియా

**అధికారుల అలసత్వంపై సుప్రీం ఆగ్రహం**

న్యూఢిల్లీ, జూన్12 (ప్రజా మంటలు): దేశ రాజధాని నగరం దిల్లీ నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రజలు నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ట్యాంకర్ మాఫియా కట్టడికి, నీటి వృథాను అరికట్టడానికి ఆప్ నేతృత్వంలోని దిల్లీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. హిమాచల్ ప్రదేశ్ నుంచి మిగులుజలాలు విడుదల కోరుతూ అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం చేసిన అభ్యర్థన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. ట్యాంకర్ మాఫియా విస్తృతంగా కనిపిస్తోంది. ఆ నీటినంతా ఆ మాఫియా మింగేసింది. నీరు వృథా అవుతోంది. దానిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు. హిమాచల్ ప్రదేశ్ నుంచి వస్తోన్న నీరు ఎటుపోతోంది? ప్రజలు బాధపడుతున్నారు. మీడియాలో ఆ దృశ్యాలను మేం చూస్తున్నాం.



వేసవిలో నీటి ఎద్దడి పదేపదే ఎదురవుతుంటే.. వృథాను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?‘ అని ప్రశ్నించింది. కోర్టుముందు ఎందుకు అసత్య ప్రకటనలు చేస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ప్రభుత్వం చర్యలు తీసుకోలేకపోతే.. ఆ పని పోలీసులకు అప్పగిస్తామని వ్యాఖ్యానించింది. దీనిపై దిల్లీ తరపు న్యాయవాది కోర్టులో తన వాదన వినిపించారు. నీటి వృథా కట్టడికి తీసుకుంటున్న చర్యలను మిగతా 2లో..

## తెలంగాణకు భారీ వర్షసూచన

**పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వానలు**

హైదరాబాద్,జూన్12 (ప్రజా మంటలు): తెలంగాణకు హైదరాబాద్ వాతావరణ శాఖ రెయిన్ అలర్ట్ ప్రకటించింది . పలు జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో ఈ రోజు నుంచి మూన్ సున్ సీజన్ ప్రారంభం కానుంది. కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ మిగతా 2లో..




## నగరంలో వర్షాలతో జాగ్రత్త

- నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు మంత్రి పొన్నం సూచన




హైదరాబాద్,జూన్12 (ప్రజా మంటలు): జీహెచ్ఎంసీ అధికారులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ అయ్యారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వర్షాకాలం సందర్భంగా తీసుకున్న జాగ్రత్తల గురించి జిహెచ్ఎంసి, వాటర్ బోర్డ్ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అడిగి తెలుసుకున్నారు. అధికారుల దృష్టకికి వచ్చిన ఫిర్యాదులపై స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వర్షాకాలం ఎలాన్ ను అధికారులు మంత్రికి తెలియజేశారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారుల సమాధానం సంతృప్తిగా లేదని అసహనం వ్యక్తం చేశారు.వాటర్ లాగింగ్ పాయింట్స్ కంటే ఎక్కువ చోట్ల ఎందుకు నీళ్ళు ఆగుతున్నాయని ప్రశ్నించారు. శానిటేషన్ అధ్వన్నంగా ఉందన్న మంత్రి.. ఎందుకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని నిలదీశారు. చెత్త కుండి పాయింట్స్ దగ్గర వీధి కుక్కల బెడద ఎందుకు పెరుగుతుంది ప్రశ్నించారు. నగరంలో శానిటేషన్ విషయంలో మిగతా 2లో..

## ప్రజా నాడి




## తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

**విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి**




హైదరాబాద్,జూన్12 (ప్రజా మంటలు): తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టెట్ ఫలితాలను విడుదల చేశారు. టీజీ టెట్ 2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024 పేపర్-1కు 57,725 మంది అర్హత సాధించగా, పేపర్-2కు 51,443 మంది అర్హత సాధించారు. పేపర్-1లో 67.13శాతం.. పేపర్-2లో మిగతా 2లో..

## మోగిన బడిగంటలు..

**తెరుచుకున్న స్కూళ్లు - ముగిసిన వేసివి సెలవులు**

**మౌళిక వసతులకు 1100 కోట్లు కేటాయించామన్న మంత్రి**

హైదరాబాద్,జూన్12 (ప్రజా మంటలు): బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు బుధవారం తెరుచుకొన్నాయి. దీంతో మిగతా 2లో..



మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ టెట్ ఫలితాలు వెల్లడి

### విడుదల చేసిన సిఎం




34.18శాతం అర్హత సాధించారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు ప్రభుత్వం కల్పించింది. ఇక, టెట్-2024లో అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డిఎస్సికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. కాగా, గత మార్చి 15వ తేదీన టిజిటెట్ 2024 నోటిఫికేషన్ వెలువడగా.. పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,423 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 20వ తేదీన ప్రారంభమైన టెట్ పరీక్షలు జూన్ 2వ తేదీతో ముగిశాయి. పేపర్-1కి 86.03 శాతం మంది, పేపర్-2కి 82.58 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్-1లో 67.13 శాతం మంది, పేపర్-2 లో 34.18 శాతం మంది అర్హత సాధించారు. పేపర్-1లో మొత్తం 85,996 మంది పరీక్ష రాయగా 57,725 మంది క్వాలి÷ అయ్యారు. పేపర్-2కు మొత్తం 1,50,491 మంది పరీక్ష రాయగా.. కేవలం 51,443 మంది మాత్రమే అర్హత సాధించారు. అభ్యర్థులు ఫలితాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలతో పోలిస్తే ఈ ఏడాది పేపర్-1లో ఉత్తీర్ణత శాతం 30.24 శాతం, పేపర్-2లో ఉత్తీర్ణత శాతం 18.88 శాతం పెరిగిందని వెల్లడించారు. అయితే టెట్ దరఖాస్తుదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కల్పించింది. సారి టెట్ అర్హత సాధించనివారు వచ్చే టెట్‌కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అదేవిధంగా టెట్‌లో అర్హత సాధించిన వాళ్లు డీఎస్సీకి ఎలాంటి ఫీజులేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చింది. ఎన్నికల కోడ్ కారణంగా టెట్-2024 ఫీజును తగ్గించలేకపోయామని ప్రభుత్వం తెలిపింది. అందుకే తదుపరి టెట్, డీఎస్సీ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

### మోగిన బడిగంటలు..

దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. ఇదిలావుంటే ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ 26వేల ప్రభుత్వ పాఠశాలలకు రూ. 11వందల కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత పదేళ్ళలో విద్య నిర్వీర్యం అయ్యిందని చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఉచిత పాఠ్య పుస్తకాలు యూనిఫాంలు పంపిణీ చేశామన్నారు. అలియా పాఠశాలకు గొప్ప చరిత్ర ఉందని 1872లో స్థాపించారని తెలిపారు. విద్యార్థులు ఆసక్తితో చదవడంతో పాటు ఆటల్లోనూ రాణించాలని సూచించారు. రాజకీయలకు అతీతంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. మెగా డీఎస్సీ ద్వారా ఖాలీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు పొన్నం ప్రభాకర్.

### నగరంలో వర్షాలతో జాగ్రత్త

శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం పీక్ అవర్స్ లో ట్రాఫిక్ పోలీసులు తప్పనిసరిగా ఫీల్డ్ మీదే ఉండాలని చెప్పారు.మిక్ష సమావేశంలో వర్షాకలంలో తీసుకుంటున్న జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మీటింగ్ కు జిహెచ్ఎంసి, వాటర్ బోర్డ్ ,ఎలక్ట్రిసిటీ ,పోలీస్ అధికారులు హాజరయ్యారు. స్ట్రీట్ లైట్స్ విషయంలో నిర్లక్ష్యంగా పని చేస్తున్న ఎలక్ట్రికల్ అధికారులపై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మంత్రి పొన్నం అసహనం వ్యక్తం చేశారు.

### ఢిల్లీలో నీటి ట్యాంకర్ల మాఫియా

వెల్లడించిన ఆయన.. వాటిపై ఒక అఫిడవిట్ దాఖలు చేస్తామని చెప్పారు. ఆ దిశగా వెంటనే నివేదికను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. తప్పుడు ప్రకటనలు చేస్తున్నారంటూ ఈ సందర్భంగా హిమాచల్ ప్రభుత్వాన్ని కూడా మందలించింది. అలాగే విచారణను గురువారానికి వాయిదా వేసింది. హరియాణా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి అదనంగా నీరు అందించాలని కోరుతూ దిల్లీ ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హీట్‌వేవ్ కారణంగా కొద్దికాలంగా రాష్ట్రంలో నీటి డిమాండ్ గణనీయంగా పెరిగిందని తన పిటిషన్‌లో పేర్కొంది. హరియాణా, యూపీ, హిమాచల్‌తో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఒక నెల పాటు అదనపు నీటిని విడుదల చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. రాష్ట్రం నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న వేళ దిల్లీలో నిర్మాణ ప్రదేశాల్లో నీటి వినియోగం, వాహనాలను కడగడం వంటి వాటిపై ప్రభుత్వం నిషేధించింది. నీటిని వృథా చేసిన వారికి రూ.2,000 జరిమానా విధిస్తామని పేర్కొంది.

### తెలంగాణకు భారీ వర్షసూచన

వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో గురువారం కూడా పలు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్?, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్?, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్ మల్గాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రెండు రోజులు గాలుల వేగం 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఉంటుందని పేర్కొంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉంటుందని అప్రమత్తం చేసింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్?కు అంతరాయం కలిగే అవకాశం ఉందని సూచించింది.



## ఏదో ఒక స్థానానికి రాజీనామా తప్పదు



నేను ఓ విషయంలో ఎటూ తేల్చుకోలేక పోతున్నాను. ఏమైనా కానీ.. వయనాడ్ లేదా రాయ్‌బరేలీలో ఒక దానికే నేను ఎంపీగా ఉండాలి. నా నిర్ణయంతో రెండు నియోజకవర్గాలు హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నాను అని వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయం అనంతరం తొలిసారి ఆయన కేరళను సందర్శించారు. ఈ రాష్ట్రం నుంచి రెండోసారి భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికల ప్రచార సమయంలో తాను రాజ్యాంగ రక్షణకు పోరాడుతున్నట్లు రాహుల్ వెల్లడించారు. ఏదోఒక నియోజకవర్గాన్ని వదులుకొనే అంశంపై శనివారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తన అభిప్రాయాన్ని పార్టీ అధిష్ఠానానికి రాహుల్ తెలిపినట్లు తెలుస్తోంది. దీనిపై జూన్ 17న అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. 2019 ఎన్నికల్లో యూపీలోని అమేఠీ స్థానంలో కేంద్ర మంత్రి స్మృతిఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్.. కేరళలోని వయనాడ్ నుంచి గెలుపొందిన విషయం తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో వయనాడ్‌తోపాటు రాయ్‌బరేలీలోను రాహుల్ పోటీ చేశారు. అమేఠీ, రాయ్‌బరేలీల్లో కాంగ్రెస్ గెలుపొంది తన కంచుకోటలను కాపాడుకుంది. రాహుల్ ఇప్పుడొక అంశంపై తీవ్రంగా ఆలోచిస్తున్నారు. మంచి మెజార్టీతో గెలిపించిన రెండు నియోజకవర్గాల్లో దేనిని వదులుకోవాలో తేల్చుకోలేకపోతున్నారు.

## ఒడిషాలో సిఎంగా తొలి గిరిజన నేత





ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితోపాటు మంత్రులుగా సురేశ్ పుజారి, రబీనారాయణ్ నాయక్, నిత్యానంద గోండ్, కృష్ణ చంద్ర పాత్ర ప్రమాణం చేశారు. గవర్నర్ రఘుబర్‌దాస్ చేతులమీదుగా ఈ కార్యక్రమం జరిగింది. భువనేశ్వర్‌లోని జనతా మైదాన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,పలువురు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రు లతో పాటు ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ కూడా హాజరయ్యారు. అంతకుముందు తాజా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌తో మోహన్ చరణ్ భేటీ అయ్యారు. నవీన్ నివాస్‌కు వెళ్లిన ఆయన ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని నవీన్‌ను స్వయంగా ఆహ్వానించారు. ఈ క్రమంలోనే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నవీన్ హాజరయ్యారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 78 స్థానాల్లో విజయం సాధించిన భాజపా.. రాష్ట్రంలో



తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే, గిరిజన నేత మోహన్ చరణ్ మాఝి రైతు బిడ్డ. ఆయన తండ్రి సెక్యూరిటీ గార్డుగానూ పని చేశారు. 1997 నుంచి 2000 వరకు సర్పంచిగా పనిచేసిన మాఝి.. 2000లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. భాజపా గిరిజన మోర్చాకు ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. న్యాయశాస్త్ర పట్టభద్రుడైన ఆయన... కేంఝర్ అసెంబ్లీ స్థానం నుంచి నాలుగుసార్లు 2000, 2009, 2019, మళ్లీ 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019 నుంచి 2024 వరకూ శాసనసభలో భాజపా సభాపక్ష కార్యదర్శిగా, చీఫ్ విప్‌గా విధులు నిర్వహించారు.

## కాళేశ్వరంపై విచారణ వేగవంతం



కమిషన్‌కు చెప్పినా ప్రతిదీ రికార్డు రూపంలో ఉండాలని, ఈ నెలాఖరు లోపు అఫిడవిట్‌రూపంలో సమాధానం ఇవ్వాలని అదేశించామని ఆయన తెలిపారు. ఎవరి ఆదేశాల మేరకునులు జరిగాయి అనేది రికార్డు రూపంలో సమాధానం వచ్చాక వాళ్లను కూడా పిలుస్తామని, సరైన ఆధారాల కోసమే అఫిడవిట్ దాఖలు చేయమని చెప్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన వాళ్ళతో అఫిడవిట్ వచ్చాక ఇతర వ్యక్తులను కూడా పిలుస్తానని, కొంతమంది అధికారులు స్టేట్ లో లేరు.వాళ్లను కూడా విచారణ చేస్తామన్నారు చంద్ర ఘోష్. విజిలెన్స్, కాగ్ రిపోర్టులు అందాయి.వాళ్లను కూడా విచారణ చేస్తామని, తప్పుడు అఫిడవిట్ ఫిల్ చేస్తే మాకు తెలిసిపోతుందన్నారు.

### పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన వైస్ ఎంపీపీ తంగేడ నగేష్

ఎల్కతుర్తి జూన్ 12 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నూతన విద్య సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేసిన ఎల్కతుర్తి మండలం వైస్ ఎంపీపీ తంగేడ నగేష్. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు, చైర్మన్ స్వప్న, మాజీ ఉప సర్పంచ్ సంకీర్తన ప్రహ్లాద్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ నుంచి నిజామాబాదుకు ప్రతి అరగంటకు ఒక బస్సు

### రీజినల్ మేనేజర్ శ్రీలత



హనుమకొండ జూన్ 12 (ప్రజామంటలు): రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీ ఆర్టీసీ) ప్రయాణికుల సౌకర్యార్థం వరంగల్ నుండి నిజామాబాద్ కు ఉదయం 4.15 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు, రాత్రి 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు ప్రతి అరగంటకు ఒక బస్సు ప్రయాణికుల సౌకర్యార్థం నడపబడుచున్నదని రీజినల్ మేనేజర్ జాస్తి శ్రీలత తెలిపారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యం కల్పించే దిశగా వరంగల్ నుంచి నిజామాబాదు కు 12 డీలక్స్ బస్సులు అదనంగా నడపబడునని ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని డీలక్స్ బస్సులలో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించగలరని కోరారు.

## పాఠశాల విద్యపై ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ : ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

రామ కిష్టయ్య సంగన భట్ల

ధర్మపురి జూన్ 12 (ప్రజామంటలు):



తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి నిలిపిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మపురి క్షేత్రంలో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమ సందర్భంగా ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రారంభకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాల కల్పన గురించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు గైకొనడం జరుగుతున్న దన్నారు. జగిత్యాల జిల్లాలో 62,730మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు, 40,488 పుస్తకాలు, 3,82,321 నోటు పుస్తకాలు, 77,797 వర్క్ బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. తాను జడ్పీ చైర్మన్ గా టీచర్ల పదోన్నతులు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ధర్మపురి సాయం డిగ్రీ కళాశాల మనుగడకు, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి కృషి చేస్తున్నామని, త్వరలో దేవాదాయ శాఖ ద్వారా ఔట్ సోర్సింగ్ కోసం నిధులు మంజూరు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించారని వివరించారు. జిల్లాలో తరుచూ పాఠశాలల సందర్శనలు చేయాలని డీఈఓ కు సూచించారు. జగిత్యాల అడిషనల్ కలెక్టర్ దివాకర, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ, నోడల్ అధికారి లక్ష్మీ నారాయణ, కరీంనగర్ డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటిసి అరుణ, కౌన్సిలర్లు, నాగలక్ష్మి, జక్కు పద్మ, గరిగే అరుణ, చైతన్య మండల సమాఖ్య అధ్యక్షులు సరిత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ మమత, సామాజిక సేవకులు దినేష్, ఎంపీవో నరేష్, ఎం ఈ ఓ, హెచ్ ఎం శ్రీనివాస్, విజయలక్ష్మి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడిఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ బాల గంగాధర్, మెప్మా, ఐకేపీ, ఆర్ పీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎపిలో చంద్రోదయం

**కొలువుదీరిన కొత్త ప్రభుత్వం**
**సిఎంగా చంద్రబాబు ప్రమాణం**
**పవన్ కళ్యాణ్, లోకేశ్ తదితరుల ప్రమాణం**
**ప్రమాణం చేయించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్**
**హాజరైన ప్రధాని మోడీ,అమిత్ షా, గడ్కరీ తదితరులు**
**కార్యక్రమంలో మార్మోగిన చంద్రబాబు, టీడిపి నినాదాలు**

విజయవాడ,జూన్12 (ప్రజా మంటలు):














ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గత ఎన్నికల్లో అతిపెద్ద విజయం సాధించిన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నూతన ముఖ్యమంత్రిగా తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చంద్రబాబుతో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఇది నాలుగోసారి. అనంతరం మంత్రులతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో సభా ప్రాంగణం జై చంద్రన్న నినాదాలతో మార్మోగిపోయింది. తెదేపా నేతలు, కార్యకర్తలు తమ స్థానాల్లోనే నిలుచుని చప్పట్లతో అభినందనలు పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీతో పాటు వేదికపై ఉన్న పలువురు అతిథులు చంద్రబాబుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్‌నాయుడు, చిరాగ్ పాసవాన్‌తో పురంధేశ్వరి, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, మాజీ గవర్నర్ తమిళిసై, మాజీ సిఎం పన్నీరు సెల్వం తదితరులు కూడా హాజరయ్యారు. పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు జాతీయ నాయకులు హాజరయ్యారు. సినీ ప్రముఖులు చిరంజీవి, రజనీకాంత్ దంపతులు, రామ్‌చరణ్ తదితరులు వచ్చారు. చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులుగా ప్రమాణం చేశారు. చంద్రబాబుతో పాటు మరో 24 మంది చేత గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. మంత్రివర్గ కూర్పులో భాగంగా జనసేన నుంచి ముగ్గురు, భాజపా నుంచి ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. సీనియర్లకు, యువతకు మధ్య సమతూకం పాటిస్తూ మంత్రివర్గాన్ని రూపొందించారు. ఇందులో 17 మంది కొత్తవారే కావడం గమనార్హం. ముగ్గురు మహిళలకు చోటు లభించింది. బీసీలు ఎనిమిది మంది, ఎస్సీలు ఇద్దరు, ఎస్టీ ఒకరు, ముస్లిం మైనారిటీల నుంచి ఒకరికి, వైశ్యుల నుంచి ఒకరికి అవకాశం దక్కింది. నలుగురు కాపులు, నలుగురు కమ్మ, ముగ్గురు రెడ్లకు అవకాశమిచ్చారు. తెదేపా నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రివర్గంలో చేరారు. జనసేన నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ మంత్రివర్గంలో చోటు దక్కించు కున్నారు. భాజపా నుంచి సత్యకుమార్ యాదవ్‌కు అవకాశం దక్కింది. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో... పవన్ కల్యాణ్ (జనసేన), నారా లోకేశ్ (తెదేపా), అచ్చెన్నాయుడు (తెదేపా),కొల్లు రవీంద్ర (తెదేపా), . నాదెండ్ల మనోహర్ (జనసేన),పి. నారాయణ (తెదేపా), వంగలపూడి అనిత (తెదేపా), సత్యకుమార్ యాదవ్ (భాజపా),నిమ్మల రామానాయుడు (తెదేపా), ఎన్.ఎమ్.డి ఫరూక్ (తెదేపా), ఆనం రామనారాయణరెడ్డి (తెదేపా), పయ్యావుల కేశవ్ (తెదేపా), అనగాని సత్యప్రసాద్ (తెదేపా),కొలుసు పార్థసారథి (తెదేపా), డోలా బాలవీరాంజనేయస్వామి (తెదేపా),గొట్టిపాటి రవి (తెదేపా), కందుల దుర్గేశ్ (జనసేన), గుమ్మిడి సంధ్యారాణి (తెదేపా), బీసీ జనార్దన్‌రెడ్డి (తెదేపా), టీజీ భరత్ (తెదేపా),ఎస్.సవిత (తెదేపా), వాసంశెట్టి సుభాష్ (తెదేపా), కొండపల్లి శ్రీనివాస్ (తెదేపా), మందిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి (తెదేపా) ఉన్నారు. ప్రమాణం చేసిన వారంతా తెలుగులోనే దైవసాక్షిగా ప్రమాణాం చేశారు. ఎన్ఎండి ఫరూక్ తెలుగులోనే అల్లా సాక్షిగా ప్రమాణం చేశారు. టిజి భరత్ ఇంగ్లీషులో ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ఒక్కొక్కరే ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, ఇతర పెద్దలకు అభివాదం చేశారు. చంద్రబాబు పలువురిని మోడీకి పరిచయం చేశారు. పవన్ కళ్యాణ్ వేదికపై అందరికి అభివాదం చేసి, తన అన్న చిరంజీవికి మాత్రం పాదాభివందనం చేశారు. కార్యక్రమం ముగిసేంతవరకు.

**తొలుత పవన్ కళ్యాణ్..తరవాత లోకేశ్**
**మంత్రిగా రెండోసారి ప్రమాణం**

మంత్రిగా నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేశారు. నారా



లోకేష్‌తో గవర్నర్ అబ్దుల్ నజీర్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఎమ్మెల్యేగా గెలవలేరంటూ వైసీపీ చేసిన రాద్ధాంతం అంతా ఇంతా కాదు. చివరకు బాడీ షేమింగ్‌కు సైతం వెనుకాడలేదు. ఇష్టానుసారంగా లోకేష్‌పై విమర్శలు గుప్పించారు. వాటన్నింటికీ ఈ ఎన్నికల్లో నారా లోకేష్ తన విజయంతో సమాధానం చెప్పారు. వైసీపీ నేతలెవ్వరికీ మాటల్లేకుండా చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఎమ్మెల్సీగా ఆపై.. మంత్రి పదవి చేపట్టారంటూ వైసీపీ చేసిన ఎద్దేవాకు గట్టి సమాధానం నారా లోకేష్ చెప్పారు. మంగళగిరి నుంచి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. తొలుతు పవన్ కళ్యాణ్ తరవాత లోకేశ్ ప్రమాణం చేయడంతో వారి స్థాయిని తెలియచేశారు.

**పలువురు సీనియర్లకు దక్కని చోటు**
**సమీకరణాలతో పక్కన పెట్టిన బాబు**

ఆంధప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుతోపాటు రాష్ట్ర మంత్రులుగా మూడు పార్టీలకు చెందిన వారు ప్రమాణస్వీకారం చేసారు. అయితే ఆ జాబితాలో మంత్రి పదవులను ఆశించిన పలువురు సీనియర్‌లు నిరాశే మిగిలింది. ఎందుకంటే తమకు తప్పకుండా మంత్రి పదవి









దక్కుతుందని అని భావించిన పలువురు సీనియర్‌లకు తాజా జాబితాలో చోటు దక్కలేదు. వారిలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అయ్యన్నపాత్రుడు, ధూళిపాళ్ల నరేంద్ర, గంటా శ్రీనివాసరావు, యరపతినేని, బొండా ఉమ, గద్దె రామ్మోహన్, బాలకృష్ణ, పరిటాల సునీత, కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి, కన్నా లక్ష్మీ నారాయణ, జివి ఆంజనేయులు, కూన రవి తదితరులు ఉన్నారు. వీరితోపాటు అస్మిత్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ మంత్రి కొండ్రు మురళితోపాటు రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో గెలిచిన పల్లా శ్రీనివాసరావుకు కూడా అవకాశం దక్కలేదు. ఉండినుంచి గెలిచిన రఘురామకృష్ణం రాజు కూడా ఉన్నారు. అయితే స్పీకర్‌తో పాటు, డిప్యూటి స్పీకర్, విప్ పదవులు కొందరికి దక్కే ఛాన్స్ ఉంది.

## మంత్రిగా జనసేనాని పవన్ కళ్యాణ్
## పవన్ పేరు పిలఅవగానే నినాదాలు
### ప్రమాణం అనంతరం అన్న చిరుకు పాదాభివందనం

విజయవాడ,జూన్12 (ప్రజా మంటలు):

ఆంధప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. కొణిదెల పవన్ కల్యాణ్ అనే నేను అంటూ ప్రమాణం చేస్తుంటే... సభా ప్రాంగణం ఒక్కసారిగా దద్దరిల్లింది. సభకు వచ్చిన వారంతా చప్పట్లతో స్వాగతం పలికారు. ప్రమాణం చేసిన తర్వాత మంత్రి పవన్ కల్యాణ్ తన అన్న చిరంజీవి కాళ్లకు దణ్ణం పెట్టారు. ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. పవన్ కల్యాణ్ మొదటి సారిగా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. సభలో అడుగుపెట్టీ పెట్టగానే మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్నారు. 2008లో రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్... ముందు ప్రజారాజ్యం బాధ్యతలు చేపట్టారు. ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవ్వడంతో 2014లో జనసేన పేరుతో పార్టీ పెట్టి ప్రజా సేవ చేస్తున్నారు. 2014 ఎన్డీఏకు మద్దతు ఇచ్చిన పవన్ 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మరోసారి కూటమితో కలిపి పోటీ చేశారు. పవన్ కల్యాణ్ గతంలో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు మాత్రం ఒక్కచోట పిఠాపురం నుంచి పోటీ చేసి భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. పవన్ కల్యాణ్ తర్వాత నారా లోకేష్ ప్రమాణం చేశారు. లోకేష్ ఇప్పటికే ఒకసారి మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. 2014లో నవ్యాంధ్రలో కొలవుదీరిన తొలి ప్రభుత్వంలో ఐటీ, గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు చూసుకున్నారు . అప్పుడు ఎమ్మెల్సీగా ఉంటూ మంత్రి విధులు నిర్వహించారు. ఈసారీ మాత్రం మంగళగిరి నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించి మంత్రిగా ప్రమాణం చేశారు.









# సంపాదకీయం

# ప్రజాస్వామ్యమే తెలుగుదేశం పునాది !

భారతదేశం పునాదులే ప్రజాస్వామిక వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంత కాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయం తో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది.ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడు కులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచింది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించారు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా..ఎందరో వెళ్లినా, అధికారం లో ఉన్నా, అధికారం లో లేకున్నా పార్టీ మాత్రం చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందిం చాల్సిందే. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. తమిళనాట అధికారంలో ఉన్న డిఎంకె కూడా అలాగే నిలిచింది. జయలలిత మరణం తరవాత అన్నాడిఎంకె ఇప్పుడు అంతర్ధానం దశలో ఉంది. కర్నాకటలో జనతాదల్ యూ కూడా అదే దశలో ఉంది. తెలంగాణలో కూడా బిఆర్ఎస్ అదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలకు పట్టం కట్టారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని మొన్నటి ఎన్నికల్లో దూరం పెట్టారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో అప్రతిహతంగా అత్యధిక స్థానాలను సాధించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన బిజెపి, ఈసారి తగిన స్థానాలను దక్కించుకోవడంలో కూడా నిరంకుశ విధానాలు అవలంబించడమే అని నిర్మొహ మాటంగా చెప్పుకోవాల్సిందే. ప్రజాస్వామ్య యుతంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా..అదే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపి కూడా అంతర్ధానదశకు చేరుకుంటుందని గుర్తించాలి. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా మొన్నటి ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు.ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడంలో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది.అందుకే పొత్తు కుదుర్చుకునే అవసరం ఇప్పటివరకు రాకపోయినప్పటికీ, తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయక తప్పలేదు. దీంతో తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామా లు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వస్తున్న నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీ ది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ భావజాలంతో 2018లో ఈ పార్టీ ఏర్పాటైంది. 2019 లో హర్యానా శాసన సభ ఎన్నికల్లో 10 స్థానాలను గెలుచుకోగా, ఈ ఏడాది మార్చి వరకు రాష్ట్రాన్ని పాలించిన బిజెపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండేది. 2019 ఎన్నికల్లోనూ ఇప్పుడు కూడా కనీసం ఒక్క ఎంపి సీటు కూడా గెలుచుకోలేకపోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. తమిళనాడులో తాను పోటీకి నిలబడిన మొత్తం 32 స్థానాలను కోల్పోయింది. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. అసెంబ్లీలో ఉన్న 39 సీట్లకు ఓ సీటును ఉప ఎన్నికల్లో పోయింది. 38 మందిలో ముగ్గురు పోను 35మంది ఎమ్మెల్యేలు ఉంటారో, జెండా ఎగరేస్తారో తెలియని పరిస్థితి. ఇదంతా పార్టీలో ప్రజలకు భాగస్వామ్యం లేకపోవడం వల్లనే అని గుర్తించాలి. ఇలాంటి పార్టీలు అంతర్ధానం కాక తప్పదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది.

## ప్రకృతిలో అద్భుతం



ఆ అడవిలో పులి, ఒక జింకను వేటాడుతూ వేగంగా వెళ్ళింది .జింక తన బలాన్నంతా వుపయోగించి మరింత వేగంగా వెళ్ళసాగింది. జింకను పట్టుకోవాలన్న ఆవేశంలో ముందున్న గోతిని చూడకుండా ఒక్క సారిగా పడిపోయింది . బతుకు జీవుడా అనుకొంటూ జింక వెళ్ళిపోయింది .

గోతిలో పడ్డ పులి ఎలా బయటకు రావాలా అని ఆలోచించసాగింది

గోతిదగ్గరున్న చెట్టుమీదకు వచ్చిన చిలుక గోతిలో వున్న పులిని చూసింది .

“అయ్యో పులీ గోతిలో పడినట్లున్నావు. నేను వెళ్లి ఏనుగుతో చెప్పి నిన్ను కాపాడమంటాను “ అంటూ వెళ్లి ఏనుగుతో మాట్లాడి వచ్చింది .

“ఈ అడవిలో జంతువుల వేట నిషేధం అని చెప్పినా ఆ పులి వినలేదు .ఇంతకుమునుపు ఒక జింకను వేటాడుతూ పొరపాటున గోతిలో పడిన సంగతి తెలిసింది .ఆ పులి అంటే ప్రతిఒక్కరూ అసహ్యించుకొంటున్నారు .అటువంటి పులిని నేను కాపాడను. అంటూ ఏనుగు చెప్పింది “ అంది చిలుక.

“ ఈ సారి ఆ ఏనుగు ఎక్కడ కనపడినా వదలకుండా పట్టుకొని చంపి తింటాను “కోపంగా అంది పులి.

కొంత సమయం గడిచింది

“పులీ, పులీ ఎవరో మానవుడు అలా వెళు_న్నాడు . ఈ అడవిలో ఎండు కట్టలు కొట్టి నగరంలో అమ్ముకొనే వ్యక్తిలాగున్నాడు. చెప్పమంటావా “అడిగింది

“మొదట వెళ్లి చెప్పు. ఇంకా ఎందుకు ఆలస్యం “అంది పులి

చిలుక ఆ మానవుడి దగ్గరకు వెళ్ళింది

‘ఆ మానవుడు నన్ను కాపాడాడంటే ,అలాగే ఇప్పుడున్న ఆకలికి ఆ మానవుడిని చంపి తింటాను ‘ మనసులో అనుకొంది పులి

చిలుక చెప్పగానే, కట్టలమ్ముకొనే కనకయ్య పులిని కాపాడడానికి అంగీకరించి తనదగ్గరున్న పెద్ద తాడు వేసి, కష్టపడి పులిని గోతిపైకి లాగాడు . “మానవా, ఇప్పుడు నిన్ను చంపి తిని నా ఆకలి తీర్చుకొంటాను “అంది పులి .

పులిమాటలు విన్న చిలుక ఉలిక్కిపడింది

“ పులీ అతను మంచి వాడు. నేను చెప్పగానే నిన్ను కాపాడాడు. ఇది అన్యాయం.” కోపంతో అంది చిలుక

“ అన్యాయం అంటూ వదిలితే నా ఆకలి తీరుతుందా” కోపంతో గర్జించింది.

తనను ఇక ఎవరూ కాపాడలేరు అని కనకయ్య మనసులో అనుకొన్నాడు.

పులి అతని దగ్గరకు వేగంగా వెళ్లి గొంతు పట్టాలని అనుకొంటున్న సమయాన అప్పుడే వీచిన గాలికి ఎండుకొమ్మ ఒకటి విరిగి నేరుగా పులి కంటిమీద పడి గుచ్చుకొనగానే “అమ్మా” అని బాధతో అంటూ ఒక్క అడుగు వెనక్కువెయడం , వెనుక వున్న గోతిలో జారిపడటం జరిగింది.

“చిలుకా , ప్రకృతిలో ఎన్నోఊహకందని అద్భుతాలు జరుగుతుంది. నేను క్రూరమృగం అయినా పులిని దయతో కాపాడితే ,ఆ పులి నన్ను చంపడానికి వస్తుంటే ప్రకృతి నా ప్రాణాలు కాపాడింది ,ఇక క్రూరమృగాలపైనా జాలి చూపను”అన్నాడు కనకయ్య

“మానవా , నీవు ఆ పులిని కాపాడినందుకు కృతజ్ఞత చూపకుండా నిన్ను చంపాలనుకోవడం ప్రకృతికి నచ్చలేదు. చిరుగాలికే ఎండిన కొమ్మ విరిగి సరిగా పులి కంటిమీద పడటం ఆ బాధలో వెనక్కు అడుగువేసి గోతిలో పడటం .అంతా ప్రకృతిలోని అద్భుతం .ఇక ఆ పులిని ఎవరూ కాపాడరు” అంది చిలుక .

ఒట్ర ప్రకాష్ రావు, తిరుత్తణి,
9787446026



కథల రచయితలకు ఆహ్వానం
గత రెండున్నర సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను నెట్ ట్రయల్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## పాలిట్రిక్స్

కొత్తగా కొలువుదీరిన
పొత్తుల ప్రభుత్వం,
కొసెల్లాలంటే తప్పదు
లొంగుబాటు తత్వం!

జంప్ జిలానీల పై
జాగ్రత్తలే ముఖ్యం,
గద్దె కొరకు తప్పదు
దోస్తులతో సఖ్యం !

..న్యాలకంటి నారాయణ
9346200066

## కవిత్వం

### పులే కాకుంటే మొసలి

లేవాలని వుంది లేవలేక
నడవాలని వుంది
నడవలేక
తన రక్తం తోడుకై ఆశ
పడుతూ

ఉదయమైనా వెలుగైనా
పిల్లలు లేవలేరు
ముడ్చుకొని దుప్పటి
కప్పుకొని
పిల్లలు లేవలేరు
దివ్యపరిమళం లాంటి
గతాన్ని
నేమరేసుకోవడం ఇక
మిగిలింది
నిచ్చెనలు ఎక్కలేను
వంతెనలు దాటలేను

గోడ మీద ఫోటోలోని
నాన్న
నవ్వుతూ ఎగతాళిగా
నా వైపే చూస్తూ

మూన్నెయి(చైన) కవిత ప్రేరణ
కోటం చంద్రశేఖర్
94492043348

# కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు నంబూద్రిపాద్

## జూన్ 13.. నంబూద్రిపాద్ జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

నంబూద్రిపాద్ భారతీయ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన రాజకీయవేత్త, సిద్ధాంతకర్త. దేశ చరిత్ర లో గుర్తింపు పొందిన గొప్ప కమ్యూనిస్టు నాయకులు. భారత దేశంలో కాంగ్రెసేతర సంబంధిత కమ్యునిస్టు పార్టీ పక్షాన ఎన్నికైన తొలి ముఖ్యమంత్రిగా వినుతి కెక్కారు. మార్క్సు వాద సూత్ర బద్ధుడు, విప్లవవాది, రచయిత, చరిత్రకారుడు. మార్క్సు వాద కమ్యూనిస్టు పార్టీ ఆచరణ వాదిగా, క్రియాశీలక నేతగా, 14 యేళ్ళ పాటు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన తీసుకున్న చొరవ, ముందుచూపు గల నిర్ణయాలవలనే దేశంలో ఈనాడు జాతీయ స్థాయి సంకీర్ణ ప్రభుత్వ రాజకీయాలకు భూమిక అయిందన్న మాట వాస్తవం. నంబూద్రిపాద్ కేరళలో శ్రీకారం చుట్టిన మౌలికమైన భూ సంస్కరణలు, విద్యా సంస్కరణలను అనుకరించే ప్రయత్నాలు ఈ నాటికి ఇతర భారతీయ రాష్ట్రాలలో జరుగుతూనే ఉన్నాయి. సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం కలిగి ఉన్నా, భూస్వామి కుటుంబంలో పుట్టినా శ్రామిక వర్గ లక్ష్యాలకు అంకితమై శ్రామిక విప్లవ ఉద్యమంలో అగ్ర నాయకుడిగా ఎదిగారు.

ఇఎంఎస్ నంబూద్రిపాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, మార్క్సిస్టు రుషి, నిరంతర క్రియాశీలి. అవిశ్రాంత కలం యోధులు. సాహితీ విమర్శకులు. సాంస్కృతిక సైనికుడు. పాలనా చతురులు. సిద్ధాంత, ఆచరణల సంగమం. విప్లవ మేధావి. భావితరాలకు చెరగని ఆదర్శం. ఒకనాటి భారత రాష్ట్రపతి కెఆర్ నారాయణన్ అభివర్ణించినట్లుగా 20వ శతాబ్దపు మహోన్నత వ్యక్తి.

ఇ.ఎం.ఎస్. అనే పేరుతో ప్రసిద్ధికెక్కిన ఏలాంకుళం మనక్కళ్ శంకరన్ నంబూద్రిపాద్, (1909 జూన్ 13 %-% 1998 మార్చి 19) 1909 జూన్ 13 నాడు, ప్రస్తుత మలప్పురం జిల్లా పెరింతాళ్ మన్న తాలూకా ఏలాంకుళం గ్రామంలోని అగ్ర బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి పేరు పరమేశ్వరన్ నంబూద్రిపాద్. విద్యార్థి దశనుంచే శాస్త్రీయ భావాలు అలవరుచుకున్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు.

చిన్న వయసులోనే ఆయన వి.టి.భట్టాద్రిపాద్ మొదలయిన పెద్దవారికి చేయూతగా, కేరళ నంబూద్రి కుటుంబాలలో పాతుకు పోయిన కులవివక్ష, సాంప్రదాయ వాదం ధోరణులకు వ్యతిరేకంగా పోరాడారు. చదువుకునే రోజుల్లో భారత జాతీయ కాంగ్రెస్ సహచర్యంతో స్వాతం త్ర్య సంగ్రామంలో తీవ్ర కృషి చేసారు.

1931 లో కాలేజీని వదిలి స్వాతంత్ర్య పోరాటంలో చేరారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. అప్పటినుంచి ఆయన దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన కాంగ్రెస్ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించారు. కేరళలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ స్థాపకుల్లో ఒకరుగా వున్నారు. 1934 లో ఆయన కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు పార్టీ అఖిల భారత ఉమ్మడి కాలంలో కాంగ్రెస్ పార్టీకి, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మార్క్సిజంతో పరిచయం చేశారు. 1936 లో కేరళలో కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపక బృందాన్ని ఏర్పాటు చేసిన ఐదుగురు సభ్యుల్లో ఆయన ఒకరు. నంబూద్రిపాద్ కేరళలో ఒక శక్తివంతమైన కమ్యూనిస్ట్ ఉద్యమం అభివృద్ధికి పునాదులు వేశారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, భూస్వామ్య వ్యతిరేక పోరాటం. రెండు పోరాటాలకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. కేరళను ఏకీకృత భాషా రాష్ట్రంగా ఏర్పర్చడానికి దారితీసిన ఐక్య కేరళ ముఖ్య ప్రతిపాదకులలో ఆయన ఒకరు.

నంబూద్రిపాద్ మొట్టమొదట 1939 లో మద్రాసు ప్రొవిన్షియల్ శాసనసభకు ఎన్నికయ్యారు. కమ్యునిస్ట్ పార్టీని విస్తృత పరచడానికి ఆయన తన వాటగా వచ్చిన ఆస్తిని పార్టీకి విరాళంగా ఇచ్చాడు. అతను 1939-42 మరియు 1948-50 మధ్య అజ్ఞాతంలోకి వెళ్ళారు. ఆయన 1941 లో భారత కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీకి ఎన్నికయ్యారు. డిసెంబరు, 1950 లో సిపిఐ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెక్రటేరియట్ సభ్యునిగా పనిచేశారు.

1957 లో కేరళ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి ఎన్నికలలో కమ్యూనిస్ట్ పార్టీ మెజారిటీ సాధించడంతో 1957 ఏప్రిల్ 5 నాడు కేరళ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టి భారత దేశంలో మొట్టమొదటి కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రిగా రికార్డులకెక్కారు. త్వరలోనే భూ సంస్కరణల చట్టాన్ని,విద్యా చట్టాన్ని తీసుకు వచ్చారు. వివాదాస్పదమైన పరిస్థితుల్లో 1959 లో కేంద్ర ప్రభుత్వం, భారత రాజ్యాంగం లోని 356 వ ప్రకరణం అనుసరించి రాష్ట్రపతి పాలన విధిస్తూ ఆ ప్రభుత్వాన్ని కూల్చి వేసింది. కేరళ శాసన సభకు 1960-64, తిరిగి 1970-77 కాలంలో ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించారు.1967 లో రెండవసారి ముఖ్యమంత్రి కావడానికి నంబూద్రిపాద్ ముస్లిమ్ లీగ్ తో సహా 7 పార్టీల మద్దతు స్వీకరించారు.

1964 లో సిపిఐ (ఎం) ను స్థాపించిన తరువాత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి అందులో చేరారు. 1964 లో జరిగిన అఖిల భారత మహాసభలో పార్టీలో కేంద్ర కమిటీ మరియు పార్టీ పొలిట్ బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆయన మరణం వరకు ఈ పదవిలో కొనసాగారు.

1977 లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా



పదవిని చేబట్టి 1992 వరకు ఆ బాధ్యతలను నిర్వహించారు. అన్ని వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను సమీకరించడంలో ఆయన నాయకత్వం అమూల్యమైనది.

ఒక తెలివైన మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా, భారతీయ సమాజంలో పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజం - లెనినిజం అన్వయించడంతో పాటు భారతీయ విప్లవం యొక్క వ్యూహానికి అనుగుణంగా సాగించాల్సిన, సాగించిన కృషిని ఆయన రచించారు. ఆయన వ్రాసిన పలు గ్రంథాలలో కేరళ చరిత్ర అనే పుస్తకం బహుళ ప్రాచుర్యం పొందింది.

భూమి సంబంధాలు, కేరళ, సమాజం, రాజకీయాలు, మార్క్సిస్టు తత్వశాస్త్రం, సాహిత్యం మరియు చరిత్రలపై ఆయన వ్రాసిన రచనలతో ఆయన్ను దేశంలోనే గాక ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన కమ్యూనిస్టు ఆలోచనా పరులలో ఒకరిగా గుర్తించ బడ్డాయి.

విశిష్ట మార్క్సిస్ట్ సూత్రవేత్తగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఆయన ముందు చూపుకు నిజాయితీ నిబద్ధతలకు కేరళ సాధించిన అభివృద్ధే తార్కాణం. ప్రజల యోజన ద్వారా కేరళలో అధికార, వనరుల వికేంద్రీకరణకు, అక్షరాస్యతా ఉద్యమానికి కృషి చేసారు. ఆంగ్ల, మలయాళ భాషల్లో అనేక పుస్తకాలు రచించిన నంబూద్రిపాద్ పత్రికా విలేఖరిగా కూడా సుపరిచితుడే. ఈ నాటికీ కేరళలో ఆయన పేరు, ఒకప్పటి ఈయన ప్రభుత్వ పనితీరుల గుఱించి దినదినం గొప్పగా చెప్పుకుంటూనే ఉంటారు.

నంబూద్రిపాద్ 1998 మార్చి 19 న మరణించారు.


# ఎంఆర్ సి భవనం నుండి ఎంపిపి కార్యాలయాన్ని ఖాళీ చేయండి

**తహశీల్దార్ కు, ఎంపిడివో లకు విడిసి, ఎండిసి ల విజ్ఞప్తి**

**విద్యా ప్రాంగణంలో రాజకీయ కార్యాలయం**


**పిల్లలకు, మహిళలకు కలుగుతున్న ఇబ్బందులు**

బుగ్గారం జూన్ 12 (ప్రజామంటలు):
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ఎమ్మార్సి భవనాన్ని కబ్జా చేసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎంపిపి, ఎంపిడివో, ఎంపీవో కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయాలని బుగ్గారం మండల అభివృద్ధి కమిటి అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి లు స్థానిక తహశీల్దార్ కు, ఎంపిడివో కు విజ్ఞప్తి చేశారు. బుధవారం వారు స్వయంగా తహశీల్దార్ మాజిద్, ఎంపిడివో మాడిషెట్టి శ్రీనివాస్ లను కలిసి విజ్ఞాపన పత్రాలు అందజేసి, వాస్తవ పరిస్థితులను వివరించారు. గతంలో అద్దె భవనంలో ఉన్న ఎంపిపి కార్యాలయాన్ని రాజకీయంగా ఎమ్మార్సీ భవనం పై కన్ను పడి కబ్జా చేసి అక్రమంగా ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. ఉన్నతాధికారుల నుండి గానీ, ప్రభుత్వం ద్వారా గానీ ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా కబ్జా చేసి ఎంఆర్ సి భవనంలో ఎంపిపి కార్యాలయాన్ని కొనసాగించడం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు, నాయకులకు తగదన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అంగన్ వాడీ కేంద్రానికి ఎదురుగా గల ఎమ్మార్సీ భవనంలో ఎంపిపి కార్యాలయం కొనసాగడం వలన రాజకీయ నాయకుల, కార్యకర్తల అడ్డాలు, ఇదే సాకుగా భావించి మద్యం ప్రియులు, గంజాయి ప్రియులు కూడా అక్కడే అడ్డాలు వేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని వారు వివరించారు. వీటి వలన పాఠశాలలోని ఆడ పిల్లలకు, మహిళా టీచర్లకు, ఆంగన్ వాడీ టీచర్లకు, పిల్లల తల్లులకు, అంగన్ వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీలకు, మహిళలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు. మద్యం ప్రియులు, గంజాయి ప్రియులు, ఆకతాయిలు, ప్రవర్తన సరిగా లేని కొందరు రాజకీయ నాయకుల వలన అనుకోని సంఘటనలు జరిగే ప్రమాదం కూడా పొంచి ఉందని వారు తహశీల్దార్ మాజిద్, ఎంపిడివో శ్రీనివాస్ లతో ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రాంగణంలో గల ఎమ్మార్సీ భవనం నుండి ఎంపిపి కార్యాలయాన్ని ప్రైవేట్ అద్దె భవనంలోకి లేదా గత కొన్ని ఏండ్లుగా ఖాళీగా ఉన్న సిరివంచ కోట బాపతు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోకి లేదా, దాని ప్రక్కనే ఖాళీ ఉన్న అంగన్ వాడీ భవనం లోకి మార్చాలని




వారు సూచించారు. గతంలో కూడా అధికారుల దృష్టికి, నాయకుల దృష్టికి తీసుకు వెళ్ళినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణమే ఈ కార్యాలయాన్ని ఖాళీ చేయక పోతే ఆడపిల్లల, మహిళల రక్షణ కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి ఆందోళన కార్యక్రమాలు కూడా చేపడుతామని వారు పేర్కొన్నారు.

## పొన్నం పై కౌశికారెడ్డి ఆరోపణలు నిరాధారమైనవి:ఆరవెల్లి మోహన్



కరీంనగర్ జూన్ 12 (ప్రజామంటలు):
గత రెండు రోజులుగా వివిధ పత్రికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని మానకొండూరు మాజీ శాసనసభ్యులు మరియు విప్ ఆరెపల్లి మోహన్ విమర్శించారు. రాష్ట్ర మంత్రి కి బూడిద రవాణా చేస్తున్న లారీలకు ఎలాంటి సంబంధం లేకున్న విషయం, ఒక శాసనసభ్యులై వారికి ఏదైనా సమాచారం ఉంటే సంబంధించిన అధికారికి ఫిర్యాదు చేసే అవకాశం ఉన్నది. లేదా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం కలదు అట్టి మార్గాన్ని వదిలివేసి తానే ఒక అధికారిగా చట్టాన్ని చేతిలోకి తీసుకొని లారీలను చెక్ చేస్తున్నట్టు పత్రిక వారితో మీడియా వారితో మాట్లాడి ఓవర్ లోడ్ పైన పొన్నం ప్రభాకర్ కి బూడిద లారీల పైన 100 కోట్ల కుంభకోణం ఉందని అసత్య ఆరోపణ చేయడం మూర?త్వమే అని అన్నారు. ఈ ఆరోపణలు నేనొక మాజీ శాసనసభ్యులుగా తీవ్రంగా ఖండిస్తున్నాని, ఈ బూడిద రవాణా అనేది బొగ్గు బాయిలు పుట్టినప్పటి నుండి ఎన్టిపిసి అప్పటి నుండి హైవే రోడ్డు మార్గం ద్వారా వరంగల్లో ఖమ్మం జిల్లాలకు వారి వారి అవసరాలకు ముడి సరుకుగా కొన్ని నిర్మాణ రంగంలోకి ఉపయోగిస్తారని, ప్రస్తుత శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి విషయ పరిజ్ఞానం లేకుండా. అవగాహనా లేకుండా మాట్లాడడం సబబు కాదు మీకు ఒక సూచన చేస్తున్నాను ఏదైనా ఆధారాలు లేని విషయాల పైన స్పందించే ముందు ఆలోచించి మాట్లాడాలి అలాంటి ప్రకటనలు చేయకూడదని విమర్శలు చేయకూడదని సూచిస్తున్నాను నిరాధారణ విషయాలపై ఇలాంటి మీడియా ప్రకటనలు చేయకూడదని హెచ్చరిస్తున్నాని మోహన్ అన్నారు.



**కేయూ వసతి గృహాలకు నూతన సంచాలకులుగా డా. ఎల్. పి. రాజ్ కుమార్ నియామకం**

హనుమకొండ జూన్ 12 (ప్రజామంటలు):
కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహాల నూతన సంచాలకులుగా గణిత శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డా. ఎల్. పి. రాజ్ కుమార్ ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన డా. రాజ్ కుమార్ ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.

**ఆడబిడ్డ వివాహానికి కాంగ్రెస్ నాయకులు వల్లపురెడ్డి రాం రెడ్డి పెళ్లి కానుక రూ. 5 వేల అందజేత**



ధర్మసాగర్ జూన్ 12 (ప్రజామంటలు):
ఆడబిడ్డ పెళ్లికి ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాంరెడ్డి పెళ్లికానుకగా రూ.5వేలు అందించి ఆదర్శంగా నిలిచారు. నారాయణగిరి గ్రామానికి చెందిన గొట్టిముక్కుల కనకయ్య సుజాత గార్ల కూతురు శ్వేత వివాహానికి కానుకగా రూ. 5 వేల ఆర్థిక సాయం రామన్న యువసేన సభ్యులు అందించారు. ఈ సందర్భంగా బుధవారం కానుకగా రూ.5 వేల ను పెళ్లికూతురికి, వారి తల్లిదండ్రులకు రామన్న యువసేన సభ్యులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పుట్ట కుమార్, మడికంటి వెంకన్న, గొట్టి ముక్కుల సుధాకర్ వక్కల వీరన్న మెడబోయిన శంకర్, గొట్టుముక్కల రాజు, రామన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద మినీ స్టేడియంలో బడి బాట కార్యక్రమం ఏకరూప దుస్తులు, నోట్ బుక్కుల పంపిణీ**

జగిత్యాల జూన్ 12 (ప్రజామంటలు):
పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2024 ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ బుక్కులను పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ ఆర్డీవో పి .మధుసూదన్, కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ. రాంచందర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎంపీపీ రమేష్, వైస్ ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, కౌన్సిలర్ లు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫామ్స్ పంపిణీ చేసిన చీఫ్ విప్ అడ్లూరి

పెగడపల్లి జూన్ 12 (ప్రజామంటలు):
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం పెగడపల్లి మండల కేంద్రంలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజే 62730 యునిఫామ్స్ , 40 వేల పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తనవంతు సహకారం అందించేందుకు సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారని తెలిపారు. పేగడపల్లి మండలానికి సాగు, త్రాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, స్థానిక స్వయం సహాయక బృందాల తో విద్యార్థులకు యూనిఫాం లు కుట్టించడం జరుగుతున్నదని తెలిపారు. 591 పాఠశాలల్లో




రు.43.50 కోట్లతో అమ్మ ఆదర్శ కమిటీల నేతృత్వంలో పనులు చేపట్టి పూర్తి అవుతున్నాయని తెలిపారు. వందకు వంద శాతం 10/10 సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రతీ రోజూ రాష్ట్ర గీతం పాడించాలనీ, అందులో ఉన్న అర్థం తెలియజేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య, నోటు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ నిబంధనలు పాటించాలి

మహాదేవపూర్ జూన్ 12 (ప్రజామంటలు):
ప్రయివేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ నిబంధనలు పాటించాలని హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య అన్నారు. బుధవారం ఎస్సై పవన్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మండలంలోని ప్రయివేట్ స్కూల్ బస్సు డైవర్స్ తో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి ఒక్క డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్సు, ఆర్. సీ బుక్ కల్గి ఉండాలని, తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలన సూచించారు. వాహనానికి నెంబర్ ప్లేట్ ఉండాలన్నారు. నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏ బస్సుపై విద్యా సంస్థ పేరు, టెలిఫోన్ నంబర్, మొబైల్ నంబర్ పూర్తి చిరునామాతో బస్సు ఎడమ వైపున, ముందు భాగంలో స్పష్టంగా కనిపించేలా రాయాలని,ప్రతి బస్సులో అత్యవసర ద్వారం ఏర్పాటు చేయాలని తెలిపారు. దానిపై స్పష్టంగా కనిపించేలా అత్యవసర ద్వారం అని రాసి ఉంచాలని ప్రతి బస్సులో అవసరమైన మందులు, పరికరాలతో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉండాలన్నారు. బస్సులో సీటింగ్ కెపాసిటీ కన్నా ఎక్కువ మంది విద్యార్థులను తీసుకవచ్చే బస్సు ఎక్కేటప్పుడు. దిగేటప్పుడు పట్టుకునేందుకు వీలుగా మెట్లకు సమాంతరంగా రెయిలింగ్ ఏర్పాటు చేయాలి. బస్సు డ్రైవర్ వయస్సు 60 ఏండ్లు మించి ఉండరాదు. డ్రైవర్ను నియమించే ముందు విద్యాసంస్థ యాజమాన్యం లైసెన్స్ ఇతర పత్రాలు, ఆరోగ్య రికార్డులు, పరిశీలించాలని, డ్రైవరు కు పాఠశాల



వాహనాన్ని కనీసం ఐదేండ్లు నడిపిన అనుభవం ఉండాలి. ప్రతి బస్సులో ఒక అటెండర్ ఉండాలని బస్సు ఇంజిన్, ఇతర పరికరాలు, లైటింగ్ సామర్థ్యం సరిగా ఉండేలా చూసుకోవాలని, ఏడాదికోసారి రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రిప్రెసర్ ట్రైనింగ్ కోర్సుల్లో బస్ డ్రైవర్లు పాల్గొనాలని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున రోడ్డు మీద తిరిగే ప్రతి బస్సుకు ఫిట్ నెస్ పరీక్షలు తప్పకుండా చేయించాలి. ఒకవేళ కండిషన్ లేని వాహనం పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇక నుంచి బస్సులపై ప్రత్యేక నిఘా పెడుతాం. నిబంధనలు పాటించని వాటిని సీజ్ చేస్తాం. ఫిట్నెస్ చేయించని స్కూల్ యాజమాన్యాలకు నోటీ సులు ఇస్తాం. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పిల్లలను పంపించే బస్సు కండిషన్ ను చూడాలని తెలిపారు. కార్యక్రమం ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ లు పాల్గొన్నారు.

## వరంగల్ ఖిల్లాలో పర్యాటకుల సౌకర్యార్థం బ్యాటరీ కార్ ప్రారంభం



హనుమకొండ జూన్ 12 (ప్రజామంటలు):
రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బుధవారం రాష్ట్రం లోనే సుప్రసిద్ధ పర్యాటక కేంద్రం అయిన వరంగల్ ఫోర్ట్ లో పర్యాటకుల సౌకర్యార్థం బ్యాటరీ కార్ ను ప్రారంభించారు. మంత్రి సురేఖ బ్యాటరీ కార్ ను కుష్ మహల్ నుండి కోట వరకు నడుపగా కలెక్టర్ ప్రావీణ్య, మేయర్ గుండు సుధారాణి కారు లో ప్రయాణించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఖిలా వరంగల్ కు వచ్చే పర్యాటకుల కోసం పర్యావరణ కాలుష్య రహిత బ్యాటరీ కార్ ను అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.... ఈ బ్యాటరీ కార్ ను యూనియన్ బ్యాంక్ సహకారంతో తయారు చేసినట్లు తెలిపారు. నలుగురు కూర్చునే సామర్థ్యం కలిగిన బ్యాటరీ కారులో రాతి కోట, కుష్ మహల్ వంటి ప్రాంతాలు తిరుగుతూ కోట అందాలను చూడవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. సత్యం, బ్యాంక్ మేనేజర్ రాజు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మూత పడిన పాఠశాలలు ప్రారంభం

**తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి**

గొల్లపల్లి జూన్ 12 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండలములో దట్నూర్ ఎస్సి కాలనీ, అబ్బాపూర్ గ్రామాల్లో మూత పడిన ప్రభుత్వ పాఠశాలలను ఎంఈఓ జమున దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభించారు. ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు



చేపట్టిందన్నారు. మండలంలోని మూడు గ్రామాల్లో తెరుచుకున్న పాఠశాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యార్థి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజిత, శ్యామల, ఆలయ చైర్మన్ బొమ్మన కుమార్, సింగారపు లచ్చయ్య, కొలగాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



**కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ ఆహ్వానం**

కరీం నగర్ జూన్ 12 (ప్రజామంటలు):
పట్టబద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్న రేపు అనగా జూన్ 13 ఉదయం 10:00 గంటలకు తెలంగాణ అసెంబ్లీలో "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రమాణ శ్రీకారం" చేయబోతున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, పట్టబద్రులు, అభిమానులు రేపు 10:00 గంటలకు హైదరాబాద్ అసెంబ్లీకి చేరుకోని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యా దానం మహాదానం

## తల్లిదండ్రుల ఆర్థిక భారం తగ్గించడమే మా ఫౌండేషన్ లక్ష్యం




జమ్మికుంట జూన్ 12 (ప్రజామంటలు): పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యా సేవలు అందించడమే మా సాహితి ఫౌండేషన్ ఉద్దేశమని ఫౌండేషన్ కోఆర్డినేటర్ మహమ్మద్ అంకూస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గార్డియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో నిర్వహిస్తున్నామని ఇందులో నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు అడ్మిషన్స్ తీసుకుంటున్నామని. తక్కువ ఫీజులతో ఫౌండేషన్ సహకారంతో నాణ్యమైన విద్యను అందించడమే మా యొక్క లక్ష్యమని తెలిపారు. నిరుపేద, మధ్యతరగతి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. 12-06-2024 నుండి అడ్మిషన్స్ తీసుకుంటున్నామని తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకొని మా కార్యాలయంలో సంప్రదించగలరని కోరుచున్నామని, పూర్తి వివరాల కోసం 8121 266 344 నెంబర్ కు కాల్ చేసి తెలుసుకోగలరని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను సన్మానించిన ప్రణవ్ బాబు

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపునిస్తుంది

## హుజురాబాద్ నియోజవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు

జమ్మికుంట జూన్ 12 (ప్రజామంటలు): కష్టపడి పని చేస్తున్న ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని, కష్టానికి తగ్గ ప్రతిఫలం వస్తుందని చెప్పడానికి నిదర్శనం ఇటీవల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియామకమైన సజ్జద్ మహమ్మద్ కాంగ్రెస్ కార్యకర్తలకు హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చెప్పాడు. బుధవారం హుజురాబాద్ పార్టీ ఆఫీసులో ఇటీవల నూతనంగా హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియామకమైన మహమ్మద్ సజ్జును స్వీట్ శాలువాతో సత్కరించాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ఓ%. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని రానున్న రోజుల్లో ప్రతి స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పిస్తామని కార్యకర్తలు చేస్తున్న కష్టాన్ని అధిష్టానం చూస్తుందని తెలిపాడు. గత 20 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్న మహమ్మద్ సజ్జును అందరూ ఆదర్శంగా తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రంజాన్ యాట్ల అశోక్, పింగిలి రమేష్ , దొడ్డే నవీన్, గోపాల్ రావు , శబొద్దీన్ , యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దౌలత్ , %చీూఖ×% కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫర్వేజ్ , యూత్ కాంగ్రెస్ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి విష్ణుదాసు వంశీ , యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు కల్లపల్లి వినోద్ , అష్రఫ్ అలీ, రాజ్ కుమార్ , సోహెల్, సల్లు బాబా మురళి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ

## జమ్మికుంట జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్



జమ్మికుంట జూన్ 12 (ప్రజామంటలు): జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో మరియు కోరేపల్లి సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు నూతన దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరాం శ్యామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యను గ్రామీణ ప్రాంతంలో బలోపేతం చేయడంలో అధిక నిధులు కేటాయిస్తుందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేటు పాఠశాల కండ దీటుగా ఎక్కువ మార్కులు సాధిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చర్య విద్యార్థులు అన్ని రంగాలలో ముందున్నారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అన్ని రకాల అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు మాత్రమే బోధన చేస్తారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు జడ్పిటిసి సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... రేపటి విద్యార్థులే దేశ ప్రగతికి పురోగామిగా నిచ్చే గొప్ప వ్యక్తులుగా మారతారని వారు గుర్తు చేశారు. తల్లిదండ్రులు కష్టపడి ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్న వారి శ్రమను వృధా చేయద్దని వారు విద్యార్థులకు సూచనలు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులది ఆయా గ్రామా పుర ప్రముఖులదని వారు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడిబాట కార్యక్రమం చేపట్టి ఎక్కువ మొత్తంలో విద్యార్థులను చేకూర్చే విధంగా ఆయా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని జడ్పిటిసి సూచన చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో అరకొర సమస్యలను ఉన్నాయని వారు గుర్తు చేశారు. ఈ సమస్యలను వెంటనే తీర్చవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని వారు సూచనలు చేయడం జరిగింది. ముఖ్యంగా అటెండర్లు స్కావెంజర్లు లేకపోవడం మూలంగా విద్యార్థులు ,ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని వారు గుర్తు చేశారు. పదవ తరగతి ఉత్తీర్ణిన విద్యార్థులకు జడ్పిటిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, కోరపల్లి ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, వావిలాల ఎంపిటిసి మర్రి మల్లేశం, కోరపల్లి ఎంపీటీసీ మమతా మోహన్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పుల్లూరి సదానందం, బిజెపి గ్రామ అధ్యక్షులు పొన్నం తిరుపతి, ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు చంద్ర కిరణ్, బాలమణి, జ్యోతి ,ఉమా, శ్రీనివాస్, పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో బడిబాటలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం

జగిత్యాల/సారంగాపూర్ జూన్ 12 (ప్రజామంటలు): సారంగాపూర్ మండలంలోని రేచపెల్లి సెక్టర్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శైలజ ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి టీచర్లు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లచక్కపేట అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం. లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వెంకటరమణ, నరసమ్మ, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు వంశి, పాఠశాల టీచర్స్ డి. లత, అంగన్వాడీ ఆయాలు, తల్లులు, కిషోర బాలికలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టిఏ అధికారులు ఆకస్మిక తనిఖీలు

## పలు స్కూల్ బస్సులపై కేసు నమోదు

### భద్రత ప్రమాణాలు పాటించని విద్యాసంస్థల స్కూల్ బస్సులపై చర్యలు,ఆర్టిఏ అధికారులు



హనుమకొండ జూన్ 12 (ప్రజా మంటలు): నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైంది విద్యార్థులను రవాణా చేసే బస్సుల ఫిట్నెస్ డ్రైవర్ లైసెన్స్ వివరాలు తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలి. ప్రమాణాలు పాటించని పెట్టిన సర్టిఫికెట్ పొందని ప్రైవేటు పాఠశాలల బస్సు లపై జిల్లావ్యాప్తంగా ఆర్టిఏ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిజానికి ప్రతి ఒక్క ప్రైవేటు విద్యాసంస్థలు తమ బస్సులను జూన్ 15 లోపు ఫిట్నెస్ పరీక్షలు చేయించు కున్న తర్వాతే రోడ్డుమీదికి ఎక్కాలి. కానీ ఇవేమీ పట్టించుకోకుండా విద్యార్థులను తరలిస్తున్న బస్సులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి వాటికి సంబంధించిన ప్రమాణ పత్రాలను కెపాసిటీ ఫిట్నెస్ పత్రాలను పరిశీలించి సరిగా లేని విద్యాసంస్థల బస్సులను ఆకస్మిక తనిఖీలు చేసి కేసు నమోదు చేశారు. హనుమకొండ లోని ప్రోగ్రెస్ పాఠశాల నిర్వహిస్తున్న బస్ పై నిబంధనలు పాటించలేదని కేసు నమోదు చేసినట్టు ఎంవిఐ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయని జిల్లాలోని విద్యాసంస్థ యజమానులు తమ బస్సులను పిల్లల భద్రతా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని ఫిట్నెస్ సర్టిఫికెట్లు పొంది సురక్షిత ప్రయాణాన్ని అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఆర్టిఏ అధికారులు ఎంవిఐ వేణుగోపాల్ రెడ్డి, పుష్కర్ నరేందర్ జి. సాంబరాజు శ్రీధర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# బూడిద లారీలకు వే బిల్లులు ఉండదనే కనీస పరిజ్ఞానం లేని కౌశిక్ రెడ్డి!

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మెటి సమ్మిరెడ్డి

జమ్మికుంట జూన్ 12 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... బూడిద లారీలకు వే బిల్లులు ఉండదనే కనీస పరిజ్ఞానం లేదు. కాంగ్రెస్ పార్టీలో కౌశిక్ రెడ్డికి రాజకీయ భిక్ష పెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవినీతి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓట్లు తగ్గాయని అక్కస్సుతో మతిభ్రమించి కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడు. పార్లమెంటు ఎన్నికల ముందు కేసీఆర్ కేటీఆర్ ను తన ఇంటికి తీసుకువచ్చి 30 కోట్లు డబ్బులు తీసుకుని ఇంటిని రిపేర్ చేయించుకున్నాడు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై పసలేని ఆరోపణలు చేశాడు ఇల్లంతకుంట దేవాలయంలో తడి బట్టలతో కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి నిరూపించాలి. లేదంటే పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి.

# పోచమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న డా. భోగ శ్రావణి



సారంగాపూర్ జూన్ 12 (ప్రజామంటలు): మండలము లచ్చక్క పేట గ్రామంలో శ్రీ లోకమాత పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల జాతర మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో బీజేవైఎం సారంగాపూర్ మండల అధ్యక్షులు దిటి వెంకటేష్, కంభం వెంకటరెడ్డి, చిట్యాల భూమారెడ్డి, ఆకుల తిరుపతి, దూలూరి వంశీ మరియు గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



# భక్తులపై ఉగ్రదాడిని నిరసిస్తూ వారాసిగూడ లో నిరసన

సికింద్రాబాద్ జూన్ 12 (ప్రజామంటలు): కాశ్మీర్ లోని మాతా వైష్ణోదేవి ఆలయ దర్శనానికి వెళ్ళి వస్తున్న భక్తులపై పాకిస్థాన్ ప్రేరేపిత జిహాది ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ బుధవారం సికింద్రాబాద్ వారాసిగూడ లోని చత్రపతి శివాజీ విగ్రహం వద్ద స్థానిక నాయకులు ఆందోళన నిర్వహించారు. భక్తులపై కాల్పులు జరిపి 10 మంది హిందూ యాత్రికులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల దాడి అమానుషమని వారు పేర్కొన్నారు. మృతి చెందిన యాత్రికుల ఆత్మశాంతికై ఈసందర్భంగా వారు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఉగ్రవాదులు నశించాలి అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బరాజు రవిప్రసాద్ గౌడ్, భాస్కర్, గిరి, కనకట్ల హరి, ఎన్.ఆర్. సత్యనారాయణ, ప్రవీణ్, సురేందర్, అంబాల రాజు, హనుమంతు, ప్రవీణ్, అనిల్ పాల్గొన్నారు.

# ఎల్ వోసి అందజేసిన లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి జూన్ 12 (ప్రజామంటలు): గొల్లపెల్లి మండలంలోని శంకర్రావుపేట గ్రామానికి చెందిన గోలి బాలకిషన్ అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రిలో చేరి వైద్య నిమిత్తం కోసం ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు లక్ష్మణ్ కుమార్ ను ఆశ్రయించగా ఈ మేరకు లక్ష 65 వేల ఎల్ఓసి బాధితుని తండ్రి గోలి రాజేందర్ కు అందజేశారు. బాలకిషన్ కుటుంబ సభ్యులు లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరసాని రాజ్యలక్ష్మి-తిరుపతిరెడ్డి మహేష్, వెంకటేష్, సుద్దాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ 'బడి బాట' ర్యాలీ

జగిత్యాల రూరల్ జూన్ 12 (ప్రజామంటలు): జగిత్యాల రూరల్ పొలాస గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీ బడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు పిల్లలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ బడీడు పిల్లలను, పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు. 3 నుండి 5 సం.ల. పిల్లలను. అంగన్ వాడి సెంటర్ కు పంపించాలని కోరారు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మమత ఉషా, ప్రభ, శారద. గంగ లక్ష్మి, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విధ్వంస పాలన నుంచి..పునర్నిర్మాణం దిశగా

## ఎపిలో కొలువుదీరిని చంద్రబాబు ప్రభుత్వం

### విజినరీ బాబుతోనే ఎపికి రక్ష అన్న నమ్మకంలో జనం

అమరావతి,జూన్12 (ప్రజా మంటలు):
ఎంతో ఉత్కంఠగా సాగిన అసెంబ్లీ ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించి... నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసిన దార్శనికుడు.. చంద్రబాబు. ఐదేళ్ల క్రితం ఎన్నికల్లో అధికారం కోల్పోయి ..కేవలం 23 స్థానాలకు పరిమితమైన దశ నుంచి... జగన్ వంటి అరాచక, విధ్వంసకర పాలకుడికి ఎదురొడ్డి పోరాడి, చంద్రబాబు అద్భుత విజయం సాధించారు. జైలుకెళ్లినా, కేసులతో ఇబ్బందులు పెట్టినా మొక్కవోని దీక్షను ప్రదర్శించారు. ప్రజల్లో మళ్లీ విశ్వాసం కలిగించి, మిత్రపక్షాలతో కలసి 164 స్థానాలు గెలుచుకుని నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. నవ్యాంధ్ర సారథిగా పాలనా పగ్గాలు స్వీకరించారు. దీంతో ఇప్పుడు అమరావతి, పోలవరం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించారు. దూరంపెట్టిన ప్రధాని మోడీ కూడా దగ్గర కావడం చంద్రబాబు దక్షతకు నిదర్శనంగా చెప్పుకోవాలి. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతిసారీ అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటి నాలుగు దశాబ్దాలు ఒకెత్తు... గడచిన ఐదేళ్లు ఒకెత్తు. గతంలో ఎందరో కాకలు తీరిన నాయకులతో కలసి పనిచేశారు. మహామహా యోధుల్ని ఢీకొట్టారు. రాజకీయ పోరాటాలు, గెలుపోటములు ఆయనకు కొత్తకాదు. ఏమాత్రం రాజకీయ పరిపక్వత లేని జగన్ వంటి నాయకుడి ఐదేళ్ల పాలనలో... చంద్రబాబు గతంలో ఎన్నడూ లేనన్ని అవమానాలు, కక్షసాధింపులు ఎదుర్కొన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారుల ఆర్థిక మూలాల్ని, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు జగన్ ఐదేళ్లు విశ్వప్రయత్నం చేశారు. 1978లో 28 ఏళ్ల వయసులో ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో ప్రవేశించాక ఇప్పటి వరకు... ఆయన 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకం. 1995లో తెదేపాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో... సెప్టెంబరు 1న ఆయన ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండు దఫాలు, నవ్యాంధ్రకు ఒకసారి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన... ఇప్పుడు నాలుగోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా, పదిహేనేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఇప్పటికీ రికార్డే! ఆయన సాధించిన విజయాల్ని తరచి చూస్తే... వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ కనిపిస్తాయి. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన చంద్రబాబు యూనివర్సిటీ రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహించారు. 1978లో చిత్తూరు జిల్లా చంద్రగిరి నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1980లో అంజయ్య మంత్రివర్గంలో స్థానం పొందారు.



1980-83 మధ్య పురావస్తు, సినిమాటోగ్రఫీ, సాంకేతిక విద్య, పశుసంవర్ధకశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి, చిన్ననీటి పారుదల వంటి శాఖల్ని సమర్థంగా నిర్వహించారు. 1981లో ఎన్టీఆర్ తన కుమార్తె భువనేశ్వరితో ఆయనకు వివాహం జరిపించారు. ఎన్టీఆర్ తెదేపాను స్థాపించాక... తొలి ఎన్నికల్లో చంద్రబాబు కాంగ్రెస్ తరఫున చంద్రగిరిలోనే పోటీచేసి ఓడిపోయారు. అనంతరం తెదేపాలో చేరి తన రాజకీయ దక్షత, సునిశిత మేధతో ఎన్టీఆర్‌కు కుడిభుజంగా మారారు. ఆగస్టు సంక్షోభంలో ఆయనకు వెన్నంటి నిలిచి, ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీలంగా వ్యవహరించారు. 1989లో కుప్పం నియోజకవర్గానికి మారిన ఆయన అప్పటినుంచీ అప్రతిహతంగా గెలుస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో తెదేపా నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించారు. భౌతిక దాడులు, హింసాకాండ యథేచ్ఛగా సాగాయి. తెదేపా కేంద్ర కార్యాలయంపై వైకాపా మూకలు దాడికి తెగబడి, విధ్వంసం సృష్టిస్తే అప్పటి ప్రభుత్వం ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. చంద్రబాబు వయసు, రాజకీయ అనుభవానికి కనీస గౌరవం ఇవ్వకుండా... వైకాపా ఎమ్మెల్యేలు వెకిలి మాటలు, వ్యక్తిగత దూషణలతో చెలరేగిపోతుంటే... నిరోధించాల్సిన జగన్ వెకిలి నవ్వులతో ప్రోత్సహించినా ఆయన సహించారు. చివరకు అసెంబ్లీలో అవమానాలు భరించలేక మళ్లీ ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెడతానని శపథం చేసి బయటకు వచ్చేశారు. ఆయనపై జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి...52 రోజులు జైల్లో పెట్టినా మౌనంగా భరించారు. ఇన్ని అవమానాలు, దాడులు ఎదురైనా చెక్కుచెదరని స్థైర్యంతో పోరాడి ఈ ఎన్నికల్లో వైకాపా మూకల్ని మట్టికరిపించారు. పార్టీ చరిత్రలోనే అనన్య సామాన్యమైన విజయాన్ని సాధించి పెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'పనిచేసే ముఖ్యమంత్రి' అన్న పేరు చాలా త్వరగా వచ్చింది. భారీ వర్షాలు, తుపానుల వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు 24 గంటల్లోపే అక్కడికి చేరుకుని పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంతవరకు దగ్గరుండి పర్యవేక్షించిన ముఖ్యమంత్రిని ఆయనకు ముందు ఎవరినీ చూడలేదు. 1996లో కోనసీమను భారీ తుపాను అతలాకుతలం చేసినప్పుడు, ఆయన నవ్యాంధ్ర పగ్గాలు చేపట్టాక హుద్‌హుద్, తిత్లీ వంటి తుపానులు ఉత్తరాంధ్రలో బీభత్సం సృష్టించినప్పుడు ఆయన వారం, పది రోజులపాటు అక్కడే మకాం వేసి పరిస్థితి చక్కదిద్దాకే వెనుతిరిగారు.అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారు. సంక్షోభం నుంచి అవకాశాలు సృష్టించుకోవాలన్నది చంద్రబాబు తరచూ చెప్పే మాట..! ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా ఉండగా... రాష్ట్ర అభివృద్ధికి విజన్-2020 తయారుచేశారు. విద్య ఒక్కటే పేదరికాన్ని పారదోలే ఆయుధమని గ్రహించి.. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఇంజినీరింగ్ కళాశాలలను ఏర్పాటుచేశారు. ఆ తర్వాత కాలంలో హైదరాబాద్ ఐటీ హబ్‌గా మారడానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి వేలసంఖ్యలో ఐటీ నిపుణులు తయారవడానికి దోహదం చేసింది. హైదరాబాద్ నగరాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఐటీ హబ్‌గా మార్చడంతో పాటు, ఐఎస్‌బీ, ఐఐఐటీ వంటి అనేక అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థల్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ వంటి మహా నగరాన్ని కోల్పోయి, ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు లేక, ఆర్థిక లోటుతో భవిష్యత్తుపై అనిశ్చిత పరిస్థితుల్లో... రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన పడే తపన.... రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడతాయని ప్రజలు బలంగా నమ్మారు. 2014లో రాష్ట్ర పాలనా పగ్గాలు ఆయనకు కట్టబెట్టారు. చంద్రబాబు అహరహం శ్రమించారు. రాజధాని అమరావతి నిర్మాణానికి అంకురార్పణ చేసి, నిర్మాణం పరుగులు పెట్టించారు. పట్టిసీమ ప్రాజెక్టును శరవేగంగా పూర్తిచేశారు. కరవు సీమ... రాయలసీమకు సాగునీరు అందించారు. పట్టుబట్టి పోలవరం ప్రాజెక్టును 70 శాతానికి పైగా పూర్తిచేశారు. గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పించారు. కియా వంటి భారీ పరిశ్రమల్ని, రూ.వేల కోట్ల పెట్టుబడుల్ని తెచ్చారు. అంతర్జాతీయంగా రాష్ట్రానికి ఒక మంచి బ్రాండ్ ఇమేజ్ కల్పించారు. రాజకీయ నాయకుల్లో ఐటీ జ్ఞానిగా, ఈ-గవర్నెన్స్‌ను ప్రజలకు పరిచయం చేసిన దార్శనికుడిగా ఆయనకు పేరుంది. ఆయన సీఎంగా ఉండగానే అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, బ్రిటన్ ప్రధాని టోనీ ÷-లబెయిర్, సింగపూర్ ప్రధాని, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ వంటివారు ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించారు. బిల్‌గేట్స్ వెంటపడి, ఒప్పించి మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించేలా చంద్రబాబు చేసిన కృషి అందరికీ తెలిసిందే..!

## శాఖల కేటాయింపులో మోడీ అశక్తత

### కూటమిలో బాబు, నితీశ్‌ల మనుగడ కష్టమే

### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిరంజన్

హైదరాబాద్,జూన్12 (ప్రజా మంటలు):
పాత వారికే పాత శాఖలు కేటాయించి.. మోదీ తన ఆశక్తతను ప్రకటించుకున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నిరంజన్ విమర్శించారు. అయితే కేంద్ర హోం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తప్పించాలని ప్రధాని మోదీని నిరంజన్ డిమాండ్ చేశారు. ఇంట్లో పాము ఉన్నట్లే అమిత్ షా దేశంలో హోంమంత్రిగా ఉన్నారన్నారు. మరోవైపు మోదీ ప్రభుత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, బిహార్ సీఎం నితీష్ కుమార్‌లు.. ఎక్కువ కాలం ఉండలేరని నిరంజన్ తెలిపారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయని నిరంజన్ తెలిపారు. నిజమైన ప్రజా సేవకుడికి అహంకారం ఉండదంటూ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు.. ప్రధాని మోదీని ఉద్దేశించి చేసినవేనని అంతా భావిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంతో సమాజంలో విద్వేషాలు పెరిగాయంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోహన్ భగవత్ వ్యాఖ్యలపై బుధవారం గాంధీభవన్‌లో నిరంజన్ స్పందించారు. మణిపూర్ అల్లర్లపై భగవత్ చేసిన వ్యాఖ్యలు మోడీ వైఫల్యాలను బయట పెడుతున్నాయన్నారు. భవిష్యత్తులో బీజేపీలో జరగబోయే పరిణామాలకు భగవత్ చేసిన వ్యాఖ్యలు సాక్ష్యంగా నిలుస్తాయని చెప్పారు. అలాగే ఈ వ్యాఖ్యలు బీజేపీలో అంతర్గత విభేదాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లుగా ఉన్నాయన్నారు. ఆయన వ్యాఖ్యలను గమనిస్తే.. నరేంద్ర మోదీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నికయ్యే అవకాశం కూడా లేకుండా పోయేదని నిరంజన్ అభిప్రాయ పడ్డారు.

## ఆ భూమి ఎమ్మెల్యే మల్లారెడ్డిది కాదు

### సుచిత్ర సర్వేనంబర్ 82లో భూమిపై నివేదిక

### మేడ్చెల్ కోర్టుకు సమర్పించిన రెవెన్యూ అధికారులు

హైదరాబాద్,జూన్12 (ప్రజా మంటలు):
బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి భారీ షాక్ తగిలింది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న 33 గుంటల స్థలం మల్లారెడ్డి కాదని రెవిన్యూ అధికారులు తేల్చారు. ఈ మేరకు మేడ్చల్ కోర్టుకు నివేదిక అందజేశారు. సైబరాబాద్ పోలీసులకు సర్వే రిపోర్ట్ పంపించారు. కానీ మల్లారెడ్డి మాత్రం దశాబ్ద కాలంగా అది తన భూమి అంటున్నారు. సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ పై 15 బాధితులు అభ్యంతరం తెలిపేసరికి తతంగం మొత్తం బయటకొచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తేహైదరాబాద్ లోని సుచిత్ర ఏరియాలో రూ.వందల కోట్లు విలువ చేసే 2 .10 ఎకరాల భూమిపై వివాదం నడుస్తుండగా, అది మొత్తం తనదేనంటూ మల్లారెడ్డి మే 18న అక్కడ హంగామా చేశారు. తన అల్లుడు రాజశేఖర్ రెడ్డి, అనుచరులతో కలిసి వెళ్లి వివాదాస్పద స్థలంలో ఉన్న ఫెన్సింగ్ ను తొలగించారు. అప్పటికే అక్కడ మరో వర్గం ఉండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. . పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డితో పాటు మరో వర్గానికి చెందినోళ్లను అదుపులోకి తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. రంగంలోకి రెవెన్యూ శాఖ దిగి విచారణ చేపట్టింది. రెవెన్యూ శాఖ చేసిన దర్యాప్తులో 33 గుంటల భూమి తనదికాదని తేలింది. దీంతో ల్యాండ్ పై ఉన్న మరో వర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డిపై చర్య తీసుకోవాలని కోరుతున్నారు.




## కమిషన్ల పేరుతో కాంగ్రెస్ కాలయాపన

### రైతు రుణమాఫీపై దృష్టి మరల్చే యత్నం

### మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు

సూర్యాపేట,జూన్12 (ప్రజా మంటలు):
విద్యుత్ కొనుగోళ్లు ,కాళేశ్వరం ప్రాజెక్టుల విచారణ పేరుతో సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. విచారణ కమిషన్లు వాటి పని అవి చేసుకుంటాయని, రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు ఎందుకు లీకులు ఇస్తోందని ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరంలో నీళ్లు నిలిపి సాగు నీరు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నీళ్లు, విద్యుత్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.పత్తి విత్తనాల కొరతలో ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని, కృత్రిమ కొరత సృష్టించి వాటిని బ్లాక్‌లో విక్రయిస్తు న్నారని మండిపడ్డారు. బ్లాక్ దందాలో ఓ మంత్రి పాత్ర ఉందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఆధారాలు అందగానే త్వరలో పూర్తి వివరాలు ప్రజలకు వెల్లడిస్తానన్నారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టులపై విచారణ పేరుతో రైతు రుణమాఫీ అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలు గడిచినా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలు దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని జగదీశ్ రెడ్డి ఆరోపించారు. తమ చేతగానితనం కప్పిపుచ్చుకునేందుకు కమిషన్ల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ ముగియడంతో హామీల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తారనే దురుద్దేశంతోనే ఇలాంటి పనులకు దిగుతున్నారన్నారు. కాంగ్రెస్ చేసే ఆరోపణల్లో నిజం లేదనే విషయం తెసుస్తోందని.. తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు ఉన్న దుస్థితి మళ్లీ కనిపిస్తోంద న్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థతను బీఆర్ఎస్ పార్టీ ప్రజల దృష్టికి తీసుకెళ్తుందన్నారు. కమిషన్ల విచారణ పేరుతో రైతు రుణమాఫీ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలయింది. ఇచ్చిన హామీల అమలు మరచి గత ప్రభుత్వాల పై నిందలు వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకుంటూ కమిషన్ల ఏర్పాటు పేరుతో డ్రామాలు చేస్తున్నదని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మండిపడ్డారు. విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రోజెక్టుల విచారణపై ఆయన స్పందించారు. విచారణ కమిషన్లు వాటి పని అవి చేసుకుంటాయి. ప్రభుత్వం ఎందుకు లీకులు ఇస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ముగిసాక హామీల అమలు పై ప్రజలు నిలదీస్తారని కమిషన్ల విచారణ పేరుతో మీడియాకు లీకులిస్తూ డ్రామాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పసలేని ఆరోపణలన్నీ వరుసగా తెలిపోతున్నాయి. పదేండ్ల క్రితం ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రంలో దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉద్యాన, పట్టు పరిశ్రమ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పై అవగాహన

### పాల్గొన్న చీఫ్ విప్ అడ్లూరి

జగిత్యాల జూన్ 12 (ప్రజామంటలు):
పట్టణములోని వికెబి ఫంక్షన్ హాల్లో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జగిత్యాల జిల్లా మరియు లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సులో ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ , జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా హార్టి కల్చర్ అధికారి ప్రతాప్ సింగ్, రైతులు, ప్రజా ప్రతినిదులు, లోహియా ఎడిబుల్స్ సంస్థ ప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.




## పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

### ఖబర్దార్ పాడి కౌశిక్ రెడ్డి

ఎల్కతుర్తి జూన్ 12 (ప్రజామంటలు):
హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మధుకర్ గౌడ్ మాట్లాడుతూ.... హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి ని మాటలు అదుపు పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నీపై దాడి చేసి తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఇకనైనా మాట్లాడేటప్పుడు మాటలు అదుపు పెట్టుకొని, ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాల్సిందిగా ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, సీనియర్ నాయకులు గడ్డం లక్ష్మినారాయణ చిదూరాల శ్రీనివాస్, రవిప్రసాద్, మణికిరణ్ మనోజ్ సంపత్ కోదాటి ప్రభాకర్ రావు, రాజేశ్వర్ రావు, సమ్మయ్య, సందీప్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యపై ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ - ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

ధర్మపురి జూన్ 12 (ప్రజా మంటలు) :
తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి నిలిపిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మపురి క్షేత్రంలో జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమ సందర్భంగా ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రారంభకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాల కల్పన గురించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు గైకొనడం జరుగుతున్న దన్నారు. జగిత్యాల జిల్లాలో 62,730మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు, 40,488 పుస్తకాలు, 3,82,321 నోటు పుస్తకాలు, 77,797 వర్క్ బుక్స్ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. తాను జడ్పీ చైర్మన్ గా టీచర్ల పదోన్నతులు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ధర్మపురి సాయం డిగ్రీ కళాశాల మనుగడకు, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి కృషి చేస్తున్నామని, త్వరలో దేవాదాయ శాఖ ద్వారా ఔట్ సోర్సింగ్ కోసం నిధులు మంజూరు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించారని వివరించారు. జిల్లాలో తరుచూ పాఠశాలల సందర్శనలు చేయాలని డీ ఈ ఓ కు సూచించారు.జగిత్యాల అడిషనల్ కలెక్టర్ దివాకర, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి,ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ, నోడల్ అధికారి లక్ష్మీ నారాయణ, కరీంనగర్ డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటిసి అరుణ, కౌన్సిలర్లు, నాగలక్ష్మి, జక్కు పద్మ, గరిగే అరుణ, చైతన్య మండల సమాఖ్య అధ్యక్షులు సరిత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ మమత, సామాజిక సేవకులు దినేష్, ఎంపీవో నరేష్, ఎం ఈ ఓ, హెచ్ ఎం శ్రీనివాస్, విజయలక్ష్మి, తహాశీల్ దార్ కృష్ణ చైతన్య, ఎంపిడిఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ బాల గంగాధర్, మెప్మా, ఐకేపీ, ఆర్ పీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.




# సామాన్యుడికి దూరంగా ఉల్లి ధరలు



**రిటైల్ మార్కెట్‌లో కిలో 50 రూపాయలు - ఆందోళనలో సామాన్య ప్రజలు**

హైదరాబాద్,జూన్ 12 (ప్రజా మంటలు): దేశంలో నిత్యావసర ధరల పెరుగుదల అనూహ్యంగా ఉంది. ఉప్పులు పప్పుల ధరలు అమాంతంగా పెరిగాయి. ఎన్నికల కాలంలో పట్టించుకునే వారు లేకపోవడంతో ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇందులో నిత్యం వాడే ఉల్లికూడా చేరింది. ఎన్నికల ముందు వరకు అదుపులో ఉన్న ఉల్లిగడ్డల ధరలు మళ్లీ కొండెక్కుతున్నాయి. వర్షాకాలం ముందే వీటికి డిమాండ్ పెరిగినట్టు పేర్కొంటు న్నారు. రిటైల్ మార్కెట్లో ఇప్పుడు ఉల్లిగడ్డ కిలో 50 రూపాయాలు పలుకుతోంది. మొన్నటి వరకు 25, 30 రూపాయల మధ్య ఉన్న దర అమాంతంగా పెరిగింది. గత రెండు వారాలుగా వీటి ధరలు 30 నుంచి 50 శాతం పెరిగాయి. ఇటీవల వరకు కేంద్రం తీసుకున్న కొన్ని చర్యల కారణంగా ఉల్లిగడ్డల ధరలు అదుపులో ఉన్నాయి. అయితే వాటిని సడలిస్తుందన్న ఆశతో కొందరు వ్యాపారులు పెద్దయెత్తున స్టాక్‌ను నిలువచేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మహారాష్ట్రలోని నాసిక్ ఉల్లి మార్కెట్‌లో సోమవారం సాధారణ రకం ఉల్లిగడ్డలు కిలో ధర రూ.26 ఉంది. ఇదే ఉల్లిగడ్డల ధర మే 25న రూ.17 ఉంది. అదే నాణ్యమైన ఉల్లి కిలో రూ.30 వరకు అమ్ముతున్నారు. ఇప్పటివరకు ఉల్లి ఎగుమతులపై కేంద్రం విధిస్తున్న సుంకాలను త్వరలోనే రద్దు చేస్తుందన్న వార్తలతో వ్యాపారులు ఉల్లిని పెద్దయెత్తున నిల్వ ఉంచడంతో డిమాండ్‌కు సప్లయికి మధ్య వ్యత్యాసం పెరిగి ధరలు పెరుగుతున్నాయని కొందరు ఆర్థిక నిపుణులు తెలిపారు. ఉల్లి లేని వంటకం ఉప్పు లేని పప్పుతో సమానం. శాఖాహారమైనా, మాంసాహారమైనా ఉల్లిపాయ లేకుండా వంట పూర్తి కాదు. అలాంటి ఉల్లితో వ్యాపారులు ఏటా చెలగాటమాడుతూనే ఉంటారు. బ్లాక్ మార్కెట్లోకి తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తుంటారు. ప్రస్తుతం మన దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత 15 రోజులుగా ఉల్లి రేట్లు 30శాతం నుంచి 50శాతం వరకు పెరిగాయి. మన మార్కెట్లలోకి క్రమంగా ఉల్లి సరఫరా తగ్గు తోంది. పూర్తిగా వర్షాకాలం రాక ముందే ఉల్లిపాయలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, పెరుగుతున్న ఉల్లి ధరలకు కళ్లెం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మన దేశంలో ఉల్లికి అతి ప్రధాన మార్కెట్ మహారాష్ట్రలోని నాసిక్‌లోని లాసల్‌గావ్ మండి. ఈ మార్కెట్‌లో ఉల్లి సగటు టోకు ధర గణనీయంగా పెరిగింది. సోమవారం ఇక్కడ హోల్‌సేల్ ధర కిలోకు సగటున 26 రూపాయలు పలికింది. గత నెల 25వ తేదీన ఈ రేటు కిలోకు సగటున 17 రూపాయలు గా మాత్రమే ఉంది. ఇప్పుడు, నాణ్యమైన ఉల్లి ధరలు మహారాష్ట్రలోని చాలా హోల్‌సేల్ మార్కెట్‌లలో కిలోకు 30 రూపాయలు దాటాయి. అయితే ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లో ఉల్లి ధరలు 50 రూపాయలుగా ఉంది. గత 15 రోజులుగా ఉల్లి ధరలు పెరగడానికి ప్రధాన కారణం డిమాండ్ – సప్లయ్ మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉండడం. ఈ నెల ప్రారంభం నుంచి మార్కెట్లలోకి వస్తున్న ఉల్లి పంట గత సీజన్లలో పండినదేగానీ, కొత్తది కాదు. ఉల్లి రైతులు, వ్యాపారులు పంటను ఇప్పటి వరకు నిల్వ చేసి, ఇప్పుడు మార్కెట్లలోకి తీసుకువస్తున్నారు. 2023–24 రబీ సీజన్‌లో దిగుబడి తగ్గవచ్చని, దీనివల్ల ఉల్లి రేట్లు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఉల్లి పంటపై ఎగుమతి సుంకాన్ని త్వరలోనే తొలగిస్తుందని రైతులు, వ్యాపారులు ఆశిస్తున్నారు. ఈ అంచనా ఆధారంగా స్టాకిస్టులు ఉల్లిపాయలను భారీగా నిల్వ చేస్తున్నారు. ఎగుమతి సుంకాన్ని తొలగించిన తర్వాత ఉల్లి ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారు. ప్రస్తుతం, ఉల్లి ఎగుమతిపై 40 శాతం ఎగుమతి సుంకం అమల్లో ఉంది. దీని కారణంగా ఉల్లి ఎగుమతుల్లో వేగం నెమ్మదిగా ఉంది. మహారాష్ట్ర నుంచి వచ్చే ఉల్లికి డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉందని వ్యాపారులు అంటున్నారు. కర్నూలులో పంట దిగుబడులు తగ్గడం కూడా ఓ కారణంగా చూడాలి. మొత్తంగా మార్కెట్లో కృత్రిమ కొరతను అడ్డుకుంటే తప్ప ధరలు దిగిరావు.



## వ్యవస్థలను గాడిలో పెట్టడమే సవాల్

**విధ్వంసం అయిన ఎపికి దారి చూపాల్సిందే**

**చంద్రబాబు ముందు ఇవే అతిపెద్ద సవాళ్లు**



అమరావతి,జూన్12 (ప్రజా మంటలు): జగన్ పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత ఇప్పుడు చంద్రబాబుపై ఉంది. ఐదేళ్లపాటు ఆయన అలుపెరగకుండా శ్రమించినా... జగన్ వచ్చి ఒక్క ఛాన్స్ అనడంతో ప్రజలు ఆయనను నమ్మారు. చంద్రబాబు కంటే బాగా అభివృద్ధి చేస్తారేమోననుకుని 2019లో ఒక్క ఛాన్స్ ఇచ్చారు. ఐదేళ్ల విధ్వంసకర పాలన చూశాక.... చంద్రబాబు విలువేంటో, ఆయన అవసరమేంటో గుర్తించారు. రాష్ట్ర విభజన కంటే ఐదేళ్ల జగన్ విధ్వంసక పాలనలోనే ఎక్కువ నష్టం జరిగిందని తెలుసుకున్నారు. ఈసారి అసాధారణ సంఖ్యలో సీట్లు కట్టబెట్టి, కనీవినీ ఎరుగని మెజారిటీలతో కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుకు మరోసారి పట్టం కట్టారు. ఇప్పుడు రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు చేతుల్లోనే ఉంది..! రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత ఆయన భుజస్కంధాలపై ఉంది. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలూ విధ్వంసమయ్యాక... ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యాక... వచ్చే ఐదేళ్లూ రాష్ట్రాన్ని పరిపాలించడం నల్లేరు మీద బండి నడక కానేకాదు. దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టడం, తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి, ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడం అంత ఆషామాషీ కాదు..!

## వంతెన పనులు పరిశీలించిన మంత్రి సీతక్క

**బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయమని ప్రకటన**

ఆసిఫాబాద్,జూన్12(ప్రజా మంటలు): ఆర్డర్స్ ఇస్తే పాస్ చేసే అధికారులుగా ఉండవద్దని, క్రియేటివిటీతో ఆలోచన చేసి ప్రజలకు మంచి జరిగేలా చూడాలని మంత్రి సీతక్క అన్నారు. ఇవాళ ఆసిఫాబాద్ మండలం అప్పపెల్లి గ్రామంలో1.80 కోట్లతో నిర్మిస్తున్న వంతెన పనులు పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలో రూ. 25 లక్షలతో నిర్మించనున్న ప్రెస్ క్లబ్ భవనానికి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. అధికారుల వినూత్నంగా ఆలోచన చేసి ప్రజలకు మేలు చేయాలని కోరారు. కొందరు కులాలు, మతాలతో రాజకీయం చేస్తూ బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. పేద బడుగు బలహీనర్గాలకు మేలు చేయడమే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్, సింగరేణి ఫండ్స్ తో అభివృద్ధి చేయాలని సూచించారు. సమస్యలు ఉంటే పరిష్కరిస్తామన్నారు. జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామన్నారు.

## సర్కార్ బడిలోనే నాణ్యమైన విద్య

**విద్యార్థులకు యూనిఫామ్, పుస్తకాలు అందచేత**
**బడిబాటలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**

వరంగల్,జూన్12 (ప్రజా మంటలు): సర్కార్ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని మంత్రి కొండా సురేఖ చెప్పారు. విద్యార్థులకు నాణ్యతమైన విద్య, ఆహారం అందించాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటేనే... పిల్లలు బాగా చదువుతారని అనుకోవద్దని.. చదువు కోవాలని ఆసక్తి ఉన్న వారు.. ఎక్కడైనా చదువుతారన్నారు. ఖిలా వరంగల్ ఆరేళ్లి బుచ్చయ్య స్కూల్లో నిర్వహించిన బడి బాట కార్యక్రమములో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంత్రి సురేఖ.. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించే బాధ్యత మహిళలదేనన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే చదివానని... మన కలెక్టర్ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని చెప్పారు. పాఠశాలల్లో త్వరలో సెమీ రెసిడెన్షల్ విధానానికి శ్రీకారం చుట్టే అవకాశం ఉందని తెలిపారు.మహిళ సంఘాలకే పాఠశాల బాధ్యతలు అప్పగించామని ఆమె చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలు తయారు చేయాలనే ఆశయంతో ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో ఫ్రెండ్లీగా ఉండి కాపీటిషన్ పరీక్షలు రాయించాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలకు సంబంధించిన పెండిగ్ బిల్లులను ఎప్పటికీకప్పుడు అందజేస్తామని మంత్రి చెప్పారు.

# గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ 2024



టెర్రర్ అంటే భయం అని అర్థం. ఉగ్రవాదం మానసికంగా చూస్తే ఇదో రుగ్మత. సామాజికంగా చూస్తే ఇదో పైశాచికత్వం, మతపరంగా చూస్తే ఇది నిషిద్ధం. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాల మూలంగా ఎంతో మంది అమాయకులైన ప్రజలు బలవుతున్నారు. ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ ప్రచురించిన గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్(జిటిఐ) 2024 నివేదిక ఇటీవల విడుదలైంది. జిటిఐ ప్రపంచ తీవ్రవాద పోకడలపై అత్యంత సమగ్రమైన వనరులను అందిస్తుంది. ఇది మొత్తం ఉగ్రవాద సంఘటనల సంఖ్య, ఉగ్రవాదుల వల్ల సంభవించిన మొత్తం మరణాల సంఖ్య, ఉగ్రవాదుల వల్ల సంభవించిన మొత్తం గాయాలు, ఉగ్రవాదుల ద్వారా బందీలుగా ఉన్న మొత్తం సంఖ్య అనే నాలుగు సూచికల ఆధారంగా 163 దేశాలకు ర్యాంక్ ఇచ్చింది. మొదటి ఐదు స్థానాలలో బుర్కినా ఫాసో, ఇజ్రాయెల్, మాలి, పాకిస్తాన్, సిరియా దేశాలు ఉన్నాయి. చివర్లో ఉన్నది జింబాబ్వే దేశం. మన దేశం 14 వ స్థానంలో ఉంది. ఈ నివేదిక తీవ్రవాదం ప్రపంచానికి ఓ ముప్పుగా మారిందని పేర్కొంది. జిటిఐ నివేదికలో 2023 సం. సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.

**తీవ్రవాదం తీవ్రత:**

రాజకీయ అస్థిరత ప్రాంతాల్లో తీవ్రవాదం వృద్ధి చెందింది. మత ప్రేరేపిత ఉగ్రవాదం గణనీయంగా తగ్గింది. తీవ్రవాద మరణాలు 2015లో 57 దేశాలలో, 2022లో 44 దేశాలలో జరగగా 2023లో మాత్రం 41 దేశాలకు తగ్గింది. బుర్కినాఫాసో దేశం తీవ్రవాదంలో మొదటి స్థానాన్ని ఆక్రమించింది. ఇక్కడ దాడులు 17 శాతం తగ్గినప్పటికీ మరణాలు 68 శాతం పెరిగాయి. 2014 నుంచి ఈ దేశంతో సహా పొరుగున ఉన్న మాలి, నైజర్లలో కూడా ఉగ్రవాదం ఏటా క్షీణిస్తోంది. 2023లో జరిగిన మొత్తం ఉగ్రవాద మరణాల్లో కేవలం పది దేశాలు మాత్రమే 87 శాతంగా ఉన్నాయి. గత దశాబ్దంలో ఇక్కడ తీవ్రవాద కార్యకలాపాల కేంద్రీకరణ తీవ్రమయ్యాయి. ప్రపంచంలో తీవ్రవాద సంఘటనలు 22 శాతం తగ్గి 3350 గా నమోదయ్యాయి. 22 శాతం పెరుగుదలతో 8352 మంది మరణించారు. 2017 తరువాత ఇదే గరిష్ఠం. హమాస్ దాడులను మినహాయించినా మరణాలు ఐదు శాతం పెరిగాయి. కనీసం ఒక మరణమైనా నమోదు చేసిన దేశాల సంఖ్య 2015లో 57 ఉండగా 2023లో 41దేశాలకు పడిపోయింది.

పాశ్చాత్య దేశాలలో....

పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల్లో తీవ్రవాద సంఘటనలు 2022తో పోలిస్తే 55 శాతం తగ్గుదల కనిపించింది. 23 దాడుల్లో 21 మరణాలు సంభవించాయి. ఇది 15 సంవత్సరాల కనిష్ట స్థాయిని సూచిస్తుంది. అమెరికా ఏడు దాడులలో 76 శాతం మరణాలను నమోదు చేసింది.

**సహెల్ ప్రాంతంలో ఎక్కువ..!**


తీవ్రవాద కేంద్రం మధ్యప్రాచ్యం నుండి సహెల్ ప్రాంతంలోకి మారింది. ఇక్కడ మొత్తం తీవ్రవాద మరణాలలో సగం కంటే ఎక్కువ. అక్టోబర్ 7న హమాస్ దాడులు తరువాత ఉత్తరఆఫ్రికా, యూరప్, ఉత్తర అమెరికాతో పాటు మధ్యప్రాచ్యంలో తీవ్రవాద సంఘటనలు తగ్గాయి.

**తీవ్రవాదం – సంఘర్షణ:**

సంఘర్షణ దేశాల్లో 2023లో 90 శాతం పైగా దాడులు, 98 శాతం మరణాలుకి సంఘర్షణ ప్రధాన కారణం. 2022లో తీవ్రవాద ప్రభావిత పది దేశాలు సాయుధ పోరాటంలో పాల్గొన్నవే. తీవ్రవాద తీవ్రత ఈ దేశాల్లో సంఘర్షణ లేని వాటికంటే ఎక్కువగా ఉంది. సంఘర్షణ లేని దేశాలలో ఒక్కో దాడికి 0.48 మరణాలు సంభవిస్తే, ఉన్న దేశాలలో 2.7 మరణాలు సంభవించాయి. సంఘర్షణకు ముందు పాలస్తీనా ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్‌లో భద్రతా పరిస్థితి క్షీణించింది. 2023 మొదటి పది నెలల్లో ఇజ్రాయెల్ పాలస్తీనాలో 2500 కంటే ఎక్కువ మత హింస కేసులు నమోదయ్యాయి. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో హమాస్ నేతృత్వంలోని అత్యంత ఘోరమైన ఉగ్రవాద సంఘటనలో 1,200 మంది చనిపోయారు. 2024 ఫిబ్రవరి మధ్య నాటికి ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ కారణంగా ముప్పై వేలకు పైగా పాలస్తీనియన్లు మరణించారు.

**ఇరాక్ లో ..**

గత దశాబ్దంలో తీవ్రవాద మరణాలు 99 శాతానికి తగ్గడంతో ఇరాక్ మెరుగు పడింది. 2007లో గరిష్ట స్థాయి నుండి 2023లో 69కి చేరుకుంది. గత యేడాది మరణాలు 65 శాతానికి




తగ్గడంతో తీవ్రవాద ప్రభావిత పది దేశాలలో ఇరాక్ లేదు. 2023కి ముందు జిటిఐ ప్రారంభమైనప్పటి నుండి ప్రతి సంవత్సరం ఇరాక్ మొదటి పది స్థానాల్లో ఉండేది.

**దక్షిణాసియాలో.....**

జిటిఐ ర్యాంకింగ్స్‌లో మనదేశం 2022సం. కంటే ఒక స్థానం మెరుగుపడి 14వ స్థానంలో నిలిచింది. దక్షిణాసియాలోని ఏడు దేశాలలో పాకిస్తాన్(4) ఆఫ్ఘనిస్తాన్(6) తర్వాత భారతదేశం (14 ) మూడవ అత్యధిక ర్యాంక్‌ను పొందింది. ఉగ్రవాదంలో అధిక ప్రభావిత ప్రాంతంగా దక్షిణాసియా కొనసాగుతోంది. మనదేశంలో ఉగ్రవాద మరణాల సంఖ్య తగ్గింది. దేశంలో 2022–23లో 18 మరణాలు, 2021–22లో 45 మరణాలు, 2020–21లో 49 మరణాలు తగ్గాయి. ఉగ్రవాదం మధ్యస్థంలో ఉండడం వల్లనే తక్కువ స్కోర్ నమోదైంది. దక్షిణాసియాలో భారతదేశం మాత్రమే అభివృద్ధిని నమోదు చేసిన దేశం కాదు. శ్రీలంక, నేపాల్‌లో ఎటువంటి ఉగ్రదాడులు మరణాలు లేవు. అయినప్పటికీ 2023లో దక్షిణాసియా అత్యధిక సగటు జిటిఐ స్కోర్‌ను కలిగి ఉన్న ప్రాంతంగా ఉంది. ఇది 2007 నుండి కొనసాగుతోంది.

**తక్షణ పరిష్కారం:**

ప్రస్తుత రాజకీయ ఉద్రిక్తతలు పరిష్కరించబడాలి. లేకుంటే తీవ్రవాదం మరింత పెరిగే అవకాశం ఉంది. గాజా సంఘర్షణ వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలి.

**డి జయరామ్**
**8247045230**

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com